## కరీంనగర్‌లో బిజీబిజీగా గడిపిన బండి సంజయ్

ఎంపీ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు

2 లో..



9లో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 23, జూలై 2023 | 16 పేజీలు


## సీజనల్ వ్యాధులతో
# తస్మాత్ జాగ్రత్త

2 లో..


**ఈగలు, దోమలు స్వైర విహారం**

**వణుకుతున్న వృద్ధులు, చిన్నారులు**

**వ్యాధుల బారినపడే అవకాశాలు**

**ముందు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులకు దూరం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : వర్షాకాలం వస్తుందంటే చాలు, అనేక రకాల వ్యాధులు, ఇన్ఫెక్షన్లను మోసుకొని వస్తుంది. వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదాలు జరిగే అవకాశం ఎంతగానో ఉంటుంది. గత 5 రోజుల నుండి వర్షాలు ఎక్కువగా కురుస్తుండడంతో నీరు కలుషితం, ఇంటి చుట్టూ నీరు నిలువడం, డ్రైనేజిలలో దోమలు, దుర్వాసన తదితర కారణాలతో చిన్నలకు, పెద్దలకు వ్యాధులు వ్యాపించే అవకాశం ఎంతగానో ఉన్నది. ఈ సీజన్‌లో వచ్చే పలు కామన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే. కొన్ని సూచనలు పాటిస్తే వాటిని రాకుండా ముందుగానే అడ్డుకోవచ్చు.





2లో...

## పారిశుద్ధ్య పనులు
# పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పారిశుద్ధ్య పనులు గ్రామాల్లో పకడ్బందీగా చేపట్టాలని, నీటి ప్రవాహాల్లో ఆటంకం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శనివారం రామగుండం మండలం న్యూపోరట్‌పల్లి, మేడిపల్లి ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గత సంవత్సరం కాల్వ బ్యాక్ వాటర్ కారణంగా నీట మునిగిన ప్రాంతాలను కాలినడకన పరిశీలించారు. గత ఏడాది బ్యాక్ వాటర్‌తో న్యూపోరట్‌పల్లి, మేడిపల్లి ప్రాంతాలు నీట మునిగాయని, ప్రస్తుతం అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. న్యూపోరట్‌పల్లి నుంచి మేడిపల్లి రైతు వేదిక వరకు దాదాపు 2 కిలోమీటర్లు నడిచి ఆయా ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

# దశను మార్చిన దళిత బంధు

**జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం కూలీలుగా, కార్మికులుగా ఉన్న దళితుల దశను మార్చివేసిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గం శాలపల్లి ఇందిరానగర్‌కు చెందిన దళితబందు లబ్ధిదారు దార సృజన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని మార్కండేయ కాలని ఎన్‌టిపిసి బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన మద్రాస్ ప్రీమియం కాఫీ షాపును పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ప్రారంభించారు.

## అర్హులైన యువత
# ఓటు నమోదు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**కోరుట్ల, ప్రభాతవార్త:** 18సంవత్సరాల నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. పట్టణంలోని కోరుట్ల ఆర్డీఓ కార్యాలయంలో ఈవీయం యంత్రాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు.

8లో...



# సీజనల్ వ్యాధులతో తస్మాత్ జాగ్రత్త

మొదటి పేజి తురువాయి..




**డెంగ్యూ,చికెన్‌గున్యా,మలేరియా....** దోమలు కుట్టడం వల్ల పై వ్యాధులు వస్తాయి.అందువల్ల దోమలు మన ఇంటి పరిసరాల్లో వృద్ధి చెందకుండా చూసుకోవాలి.ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలి.ఇంట్లో దోమ తెరలను వాడాలి.మస్కిటో కాయిల్స్,రీపెల్లెంట్లు,ఒడోమాస్ క్రీములు ఉపయోగించాలి.దోమలు కుట్టకుండా చూసుకుంటే చాలు,,,పై వ్యాధులు రాకుండా ఉంటాయి.

**డయేరియా...** వర్షాకాలం సీజన్‌లో అపరిశుభ్రంగా ఉండే,కలుషితమైన నీరు,ఆహారాలను తీసుకుంటే డయేరియా వస్తుంది.జీర్ణాశయంలో ఇన్ఫెక్షన్ ఏర్పడుతాయి.విరేచనాలు, వాంతులు అవుతాయి.దీన్ని నివారించాలంటే శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలి.ఆహారం వేడిగా ఉండగానే తినేయాలి.ఆహారం వండేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. బయట చిరుతిల్లు,జంక్‌ఫుడ్ తినడం మానేయాలి.వీలైనంత వరకు హోం ఫుడ్‌నే తీసుకోవాలి.ఇలా చేస్తే డయేరియా రాకుండా ఉంటుంది.

**జలుబు,ఫ్లూ...:** వర్షాకాలంలో జలుబు,ఫ్లూ జ్వరం సహజంగానే ఎవరికైనా వస్తుంటాయి.దీంతో తుమ్ములు,దగ్గు వస్తాయి.ఇవి ఇతరులకు జలుబు,ఫ్లూ జ్వరాన్ని వ్యాపింపజేస్తాయి.అందువల్ల ఒకరికొరకు దూరంగా ఉండాలి.షేక్ హ్యాండ్ ఇవ్వరాదు.ఇతరులు వాడే ఏ వస్తువైనా వాడరాదు.అలాగే ఈ వ్యాధులు ఉన్నవారు తుమ్మినా,దగ్గినా ముక్కుకు అడ్డంగా కర్చీఫ్ లాంటివి పెట్టుకోవాలి.ఇలా చేస్తే ఈ రెండు వ్యాధులు రాకుండా ఉంటాయి.

**టైఫాయిడ్,వచ్చకామెర్లు(జాండిస్)...:** కలుషితమైన నీటిని తాగడం వల్ల టైఫాయిడ్ జాండీస్ వస్తాయి.దీని వల్ల జ్వరం ఉంటుంది.టైఫాయిడ్‌లో జీర్ణాశయంపై ప్రభావం పడుతుంది.జాండిస్‌లో లివర్‌పై ప్రభావం పడుతుంది.పరిశుభ్రమైన నీటిని,తాజా ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఈ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.చల్లని నీటిని తాగడం మానేయాలి.బయట అమ్మే శీతలపానీయాలు తాగరాదు.ఇంటి బయట ఆహారాన్ని తగ్గించాలి.నీటిని బాగా మరిగించి తాగితే ఇంకా మంచిది.టైఫాయిడ్,జాండీస్‌లు రాకుండా ఉంటాయి.

**కలరా....:** వర్షాకాలంలో వచ్చే వ్యాధులలో కలరా కూడా ఒకటి.పరిశుభ్రతను పాటించడం వల్ల ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు.వేడివేడి తాజా ఆహారం తినాలి.పరిశుభ్రమైన నీరు సేవించాలి.బయటకు వెళ్లి వచ్చినప్పుడు,టాయిలెట్‌కు వెళ్లి వచ్చాక,చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.ఇలా చేస్తే కలరా రాకుండా అడ్డుకోవచ్చు.అందుకే ప్రతి ఒక్కరు చిన్నపెద్ద తేడా లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాదుల బారిన పడకుండా ఉండగలుగుతారు.

**ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**పుప్పాల శ్రీధర్,జగిత్యాల జిల్లా వైద్యాధికారి**

వర్షాకాలం కాబట్టి ప్రతి ఒక్కరు వారు నివసించే ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫ్రిడ్జ్‌లు, కూలర్‌లలో,ఇంటి ముందు కందకాలలో నీరు ఉంటే దోమలు తయారు అవుతాయని, టైర్లు, ట్యూబ్‌లు, కొబ్బరి బొండాలు నివసించే ప్రాంతాలలో ఉంచుకోవద్దని,వీటితో దోమలు,ఈగలు ఎక్కువగా ఉంటాయని దీంతో వ్యాదుల భారీన పడే అవకాశం ఉంటుందని చిన్నలు,పెద్దలు,వృద్దులు కాచీ చల్లార్చిన నీటిని త్రాగాలని,వేడిగా ఉన్నప్పుడే భోజనం చేయాలని మిగిలిన పదార్థాలను తినవద్దని,ఈ వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకుంటే వ్యాదులు భారీన పడే అవకాశం ఉండదని పేర్కొన్నారు.

**చిన్నారులు,వృద్దులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**ఇంటి ఆహారాన్ని భుజించాలి**

**డా.ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి,పిల్లల వైద్య నిపుణులు,జగిత్యాల**

గత 5 రోజుల నుండి వర్షాలు తీవ్రంగా కురుస్తున్నందున,వారు నివసించే ప్రాంతాలలో నీరు నిల్వ ఉండటం చేత దోమలు,ఈగలు తయారు అయి,డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ సంక్రమిస్తాయని,జ్వరం వచ్చినట్లు అనిపిస్తే వైద్యులు సలహా మేరకే మందులు వాడాలన్నారు.కాచి వడబోసిన నీరునే త్రాగాలని,బయటి ఆహార పదార్థాలు తీసుకోవద్దని,తడిసిన బట్టలు కాక,ఎండిన దుస్తులు వేసుకోవాలని,పిల్లలు,వృద్దులు వర్షాలకు బయట తిరగవద్దని,అత్యవసరం ఉంటేనే ఇతర ప్రాంతాలకు వెళ్లాలని తదితర జాగ్రత్తలు పాటిస్తే వర్షాకాలంలో వచ్చే వ్యాదులను నివారించవచ్చని పేర్కొన్నారు.

# మూడు పంటలు కావాలా.... మూడు గంటలు కావాలా..?

**- రైతు సంక్షేమం ఆలోచించే నాయకుడు సిఎం కేసీఆర్**

**- నన్ను ఆదరించి ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా**

**- నేను మాటల మనిషిని కాదు... చేతల మనిషిని**

**- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** మూడు పంటలు కావాలా... మూడు గంటల విద్యుత్ కావాలా... మతం పేరిట మంటలు కావాలా....? మీరే ఆలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ క్లస్టర్ లో శాయంపేట, నాగంపేట, కోరపల్లి, వెంకటేశ్వరపల్లి, పాపయ్యపల్లి, బిజిగిరి షరీఫ్ క్లస్టర్ లో గ్రామ రైతులు, ప్రజలు రైతు వేదికలో శనివారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ పై చేసిన వ్యాఖ్యలను నిరసనగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరై రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... రైతుల సంక్షేమం కోసం ఆలోచించే గొప్ప నాయకుడు మన సిఎం కేసీఆర్ అని కొనియాడారు. నేనుమాటల మనిషిని కాదని చేతల మనిషిని అని నన్ను ఆదరించి ఒక్క అవకాశం ఇవ్వండని, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని అన్నారు. కాంగ్రెస్ లాంటి దుష్టశక్తులు ఎన్ని వచ్చినా రైతులను కాపాడుకునే నాయకుడు కేసీఆర్ ఉన్నడని, ఇది రైతు రాజ్యం, రైతే రాజు అన్న సిఎం కేసీఆర్ అని మీరు ఆలోచించాలని కోరారు. రైతులందరూ రాత్రులంతా కరెంటు కోసం పడిగాపులు గాసిన రోజులు చూసామని తెలంగాణ ఉద్యమమే కరెంటు మీద పుట్టిందని, రైతులను కాల్చి చంపింది చంద్రబాబు నాయుడు కాదా అని ప్రశ్నించారు. 2001 నాడు కరెంటు కోసం ఉద్యమం ఎత్తుకున్నది సిఎం కేసీఆర్ కాదా...??? అని మీరే చెప్పాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా హుజురాబాద్ నియోజకవర్గానికి ఒక లక్ష 17వేల ఎకరాలకు నిరందిస్తున్న వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. చిల్లరగా సోషల్ మీడియాలో ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్నరని, సర్వేలో నేను గెలుస్తా అని తెలిసి జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. నాకు ఒక్క ఛాన్స్ ఇవ్వండని అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, నాగంపేట్ సర్పంచ్ స్వాతి, కృష్ణారెడ్డి, శాయంపేట సర్పంచ్ సుజాత, కోరపల్లి సర్పంచ్ రమ, వెంకటేశ్వరపల్లి సర్పంచ్ కుమార్, పాపయ్యపల్లి సర్పంచ్ ఆగయ్య, బిజిగిరి షరీఫ్ సర్పంచ్ సదయ్య, ఎంపిటిసిలు మమతా మోహన్, రాజయ్య, స్వరూప, ఇతర గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, పిఏసిఎస్ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బిజీబిజీగా గడిపిన బండి సంజయ్

మొదటి పేజి తురువాయి..

**- ఎంపీ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తన కార్యాలయంలో బిజీబిజీగా గడిపారు. పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు, కార్యకర్తలు, నాయకులతోపాటు దూర ప్రాంతాల నుండి సైతం పలువురు అభిమానులు సంజయ్‌ను కలిసేందుకు ఎంపీ కార్యాలయానికి వచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆపాయ్యంగా పలకరిస్తూ వారి సమస్యలను ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక సమస్యలపై వినతి పత్రాలు అందించగా, వాటిని స్వీకరిస్తూ వాటి పరిష్కారంపై దృష్టి సారించారు. సంబంధిత అధికారులకు ఫోన్లు చేస్తూ ఆయా సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో పార్టీ పరిస్థితి గురించి వాకబు చేస్తూ, స్థానికంగా పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.

# దశను మార్చిన దళిత బంధు

మొదటి పేజి తురువాయి..

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. దళితులకు ఆర్థిక చేయుతనందించి వారిని ఉన్నత పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకానికి రూపకల్పన చేశారని, ఈ పథకం ద్వారా గతంలో లబ్ధిపోందిన దార సృజన, మొదటగా మద్రాస్ ప్రీమియం కాఫీ షాపును ప్రారంభించారని, షాపు ద్వారా అద్భుతంగా లాభాలు రావడంతో మరో షాపును కూడా నెలకొల్పి మరో ఇద్దరికి ఉపాధిని కల్పించారని అభినందించారు. దళితబంధు పథకం దళితులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందనడానికి సృజన చక్కటీ ఉదాహరణగా నిలిచిందని అన్నారు. ఎంబిఏ పూర్తి చేసిన సృజన భర్త శ్రీనివాస్ ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తూ చాలిచాలని జీతంతో జీవనానిన గడిపే వారి జీవితాల్లో దళితబంధు ఆర్థిక వెలుగులను సృష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఈడి ఎస్సి కార్పొరొన్ నాగార్జున, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేట్ రాంబాబు, దార సృజన వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

మొదటి పేజి తురువాయి..



న్యూపోరట్‌పల్లి నుంచి మేడిపల్లి రైతు వేదిక వరకు దాదాపు 2 కిలోమీటర్లు నడిచి ఆయా ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని, పిచ్చి మొక్కలను, చెత్తను వెంటనే తొలగించాలని, వారం రోజులలో మరోసారి పర్యటించడం జరుగుతుందని, అప్పటిలోగా పారిశుద్ధ్య పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో రామగుండం తహశీల్దార్ జావెద్ పాషా, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

**దశను మార్చిన దళిత బంధు...** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం కూలీలుగా, కార్మికులుగా ఉన్న దళితుల దశను మార్చి వేసిందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం హుజూరాబాద్ నియోజక వర్గం శాలపల్లి ఇందిరానగర్‌కు చెందిన దళిత బంధు లబ్ధిదారు దార సృజన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని మార్కండేయకాలనీ వద్ద ఏర్పాటు చేసి మద్రాస్ ప్రీమియం కాఫీ షాపును కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లాకు చెందిన ఈడి ఎస్సీ కార్పొరేషన్ నాగార్జున, నెహ్రు యువ కేంద్రం కో ఆర్డినేటర్ రాంబాబు, దార సృజన, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ధ్వంసమైన రోడ్లు... ప్రయాణికులు లేక ఆటో డ్రైవర్ల తిప్పలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి నుండి గుంపుల వెళ్ళే రహదారి ప్రయాణికుల పాలిట నరకం చూపిస్తుంది. గతంలో మానేరు నదిలోని వివిధ ఇసుక క్వారీల నుండి వేలాది లారీలు ఓవర్ లోడ్ తో ఈ మార్గంపై ప్రయాణించడంతో రోడ్డు పాడైపోయింది. దానికి తోడు ఇటీవలి భారీ వర్షాలు కారణంగా రోడ్డు విధ్వంసమైన వాహనాలపై ప్రయాణానికి ఏ మాత్రం వీలు కాకుండా పోయింది. నిత్యం వందలాది మంది ప్రయాణికులు అటు జమ్మికుంట ఇటు పోత్కపల్లి రైల్వే స్టేషన్, సుల్తానాబాద్, కరీంనగర్ కు ప్రయాణించేవారు. ఈ రోడ్డుపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని అష్టకష్టాలు పడి ప్రయాణం చేస్తున్నారు. రోడ్డు దుస్థితిని పట్టించుకుని పాలకులను వాహనదారులు శాపనార్థాలు పెడుడుతున్నారు. ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకుని ఉపాధీని పొందే స్థానిక ఆటో డ్రైవర్ల పరిస్థితి ఈ రోడ్ల దుస్థితి కారణంగా ఇరకాటంలో పడింది. తమ ఆటోలలో ప్రయాణించేవారు కరువై దిగాలు పడుతున్నారు. మార్గమధ్యంలో ఆటోలు బురదలో దిగబడి పోతున్నాయి. శనివారం పోత్కపల్లి నుండి ఇందుర్తికి ప్రయాణికులను దించడానికి వెళ్ళి తిరిగి పోత్కపల్లి కి వస్తున్న సమయంలో రంగు ఆనంద్ గౌడ్ అనే వ్యక్తి ఆటో రోడ్డుపై గుంతలో దిగబడింది. ఆటోలోని ప్రయాణికులే దాన్ని బురదలో నుండి పైకి లాగారు. ఈ సందర్భంగా ఆటోలని ప్రయాణికులు, ఆటో డ్రైవర్ రోడ్ల పరిస్థితి పై స్పందించని స్థానిక ప్రజా ప్రతినిధులపై శాపనార్థాలు పెట్టారు. పోత్కపల్లి నుండి గుంపుల వరకు రోడ్డు మంజూరు అయిందని ఘనంగా చాటుకుని రోడ్డు నిర్మాణానికి అట్టహాసంగా శిలాఫలకం వేసి పాలాభిషేకాలు జరిపించుకున్న ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఎక్కడ అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని ఈ రోడ్డు నిర్మాణం ప్రారంభించాలని అప్పటి దాకా కనీసం గుంతలను పూడ్చి రవాణాకు అనుకూలంగా రోడ్డును తీర్చిదిద్దాలని మారుతి ఆటో యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

# బూత్ బంగ్లాను తలపిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల

**- ప్రహారీ గోడ లేక పాములకు, పశువులకు నిలయంగా మారిన పాఠశాల**

**- శిథిలం అయిన ప్రైమరీ స్కూల్... శిథిలావస్థకు చేరిన హైస్కూల్**

**- రాగినేడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల దుస్థితి**

**- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్రంలో అభివృద్ధిని హద్దులు దాటించాం... ఇక దేశ రూపు రేఖలు మారుస్తాం... బంగారు భారత్‌ను నిర్మిస్తామని చెబుతున్న సిఎం కెసిఆర్... తను ముఖ్యమంత్రిగా ఉన్న తెలంగాణలో పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరినా, నూతన భవన నిర్మాణాలు చేపట్టడం పక్కన పెడితే కనీసం మరమ్మతులు చేయించాలన్న సోయి కూడా లేదని పెద్దపల్లి మండలంలోని రాగినేడు గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలంలోని రాగినేడు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను చూస్తే ఇది బడియేనా... లేక పాడు పడ్డ బంగళానా..? అనాల్సి ందే. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించు కోకపోవడంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరుకోగా, పాడు పడ్డ బంగళా కంటే దారుణంగా దర్శనమిస్తుంది. బిల్డింగ్ పెచ్చులు ఊడి పడుతుండటంతో బిల్డింగ్ పడిపోతుందా అనే అనుమానంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఆ పాఠశాలకు పంపాలంటే భయపడుతున్నారు. బిల్డింగ్ పెచ్చులు ఊడి రాడ్స్ బయటపడ్డాయి. ఒక్క భవనమే కాకుండా ఈ పాఠశాలకు ప్రహారీ గోడ లేక పాములకు, పశువులకు నివాస స్థలంగా మారింది. పిల్లలకు సరైన బాత్ రూంలు, తాగునీటి వసతులు లేక అధ్వాన్నంగా తయారయ్యాయని, ప్రభుత్వ పాఠశాలలు ఇంత దారుణమైన పరిస్థితిలో ఉంటే పిల్లల భవిష్యత్ ఏం కావాలని గ్రామస్తులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. గత ఐదు సంవత్స రాల నుంచి ఇదే పరిస్థితి అని గ్రామస్థులు వాపోతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల దుస్థితిని చూసి పేద,



మధ్య తరగతి ప్రజలు తమ పిల్లలకు ఈ పాఠశాలకు పంపించేందుకు వెనుకాడుతున్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో స్కూల్‌ను అభివృద్ధి చేస్తామని, నూతన భవనాలు నిర్మిస్తామని చెప్పిన అధికారులు... సంవత్స రాలు గడిచినా ఎటువంటి అభివృద్ధి చేయకపోవడంతో, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కనగర్తి, బ్రాహ్మణపల్లి, కొత్తపల్లి గ్రామాల నుంచి ఈ పాఠశాలకు వచ్చి ఉన్నత చదువులు చదివి ఎందరో మంచి స్థానాలలో ఉన్నారు కానీ నేడు శిథిలావస్థకు చేరి భవిష్యత్ తరాలకు గ్రామంలో స్కూల్ ఉంటుందో లేదో అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గ్రామంలోని బడిని బాగు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎంపి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మైపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రొద్దుటూరు సంజీవ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పల్లె సంజీవ రెడ్డి, వీరస్వామి, సర్పంచులు భద్రయ్య, కిషన్ రావు, రంజీత్ రావు, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు హనుమంతు, ఎంపిటిసిలు గాండ్ల తిరుపతి, నాయకులు శ్యామ్ రావు, మాతంగి లక్ష్మయ్య, కల్లూరి పోచయ్య, సంపత్, మహేష్, వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## జడ్పి చైర్మన్‌ను సన్మానించిన ముత్తారం ప్రజాప్రతినిధులు

ముత్తారం, ప్రభాతవార్త.



విదేశీ పర్యటనలో భాగం లండన్ మ్యూజియంలో గల భారత రత్న డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్ర హాన్ని సందర్శించి తిరిగి స్వదేశానికి వచ్చిన పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌ను ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శనివారం మంథనిలో రాజగృహాలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌ను ముత్తారం మండల ప్రజాప్రతినిధులు కలిసి, శాలువా కప్పి, మొక్కను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లండన్ మ్యూజియంలో భారత రత్న డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహాం వివరాలను వారికి ఆయన వివరించారు. కార్యక్రమంలో సీతంపేట సర్పంచ్ పులిపాక నగేష్, మాజీ సర్పంచ్ చెలుకల అశోక్ కుమార్, సీతంపేట ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు లింగం రాజు, వార్డు మెంబర్ మామిడి సంపత్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు



### అవివాహితపై అత్యాచారం నిందితుడు అరెస్ట్

ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన నేతరి రామయ్య అనే వ్యక్తి ఈ నెల 14 న మధ్యాహ్నం ఇదే గ్రామానికి చెందిన ఓ అవివాహితపై ఇంట్లోకి చొరబడి అత్యాచారం చేసినట్లు జూలపల్లి పోలీసులు తెలిపారు. బాధితురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు జూలపల్లి పోలీసులు తెలిపారు.

### ఇద్దరు దొంగల అరెస్ట్

జమ్మికుంట, ప్రభాత వార్త:




జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చోరికి పాల్పడిన ఇద్దరి దొంగలను జమ్మికుంట బస్టాండ్ లో పట్టుకున్నట్లు జమ్మికుంట సిఐ రమేష్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ.... గత నెల 26వ తేదిన గుగులోతు రాజేందర్, పాశం పవన్, చండాలి సంతోష్ ముగ్గురు వ్యక్తులు కలిసి ఆటోలలో వచ్చి వెంకటేశ్వర స్వామి దేవాలయాలలో చోరీ చేసినట్లు పేర్కొన్నారు. రాజేందర్, పవన్‌లు జమ్మికుంట బస్టాండ్ లో అనుమానాస్పందంగా కనబడడంతో వారిని పట్టుకుని విచారించగా వారి వద్ద నుండి ఒక ముక్కుపుడక, కాలు పట్టితో పాటు 5వేల రూపాయలను, నగుదును స్వాధీనం చేసుకున్నామని, తప్పించుకుని తిరుగుతున్న మరో ఇద్దరిని పట్టుకుని దొంగలించిన సొమ్మును పూర్తిస్థాయిలో రికవరీ చేస్తామని సిఐ రమేష్ తెలిపారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ యూనిస్ అహ్మద్ తో పాటు పోలీసులను అభినందించారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మెట్‌పల్లి విద్యార్థులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌సెలక్షన్స్ జగిత్యాల జిల్లాలో నిర్వహించిన సెలక్షన్‌లో మెట్‌పల్లికి చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 24, 25తేదిలలో హాకీంపేట్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో స్కూల్ సెలక్షన్‌లో పాల్గొనుటకు మెట్‌పల్లికి చెందిన విద్యార్థులు 5వ తరగతిలో గోరుమంతుల శ్రీకేష్‌బాబు సుంచు హర్షిత్, నాలగవ తరగతి విభాగంలో నల్ల ధీరజ్, రోహన్ ఎంపికవ్వడం పట్ల జిల్లా వ్యాయమ విద్యా ప్రధాన కార్యదర్శి ఆశోక్, వ్యాయమ ఉపాధ్యాయులు కొమురయ్య, జ్ఞానేశ్వర్, క్రీడాకరులు , తల్లిదండ్రులు సురేంధర్, పురుషోత్తంలు అభినందనలు తెలిపారు.

### బురద రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపిన టిజెఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నంలోని 4వ వార్డులోని బురదమైన రోడ్లపై తెలంగాణ జన సమితి ఇబ్రహీం పట్నం మండల అధ్యక్షుడు కంతి రమేష్ ఆధ్వర్యంలో టిజెఎస్ నాయకులు, గ్రామస్థులు వరి నాట్లు వేసి శనివారం నిరసన తెలిపారు. ఈ మేరకు టిజెఎస్ మండలాధ్యక్షుడు కంతి రమేష్ మాట్లాడుతూ రోడ్లపై ఎంతోమంది వాహనదారులు తీవ్ర ఇబ్బందుల పాలైనప్పటికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజిలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కలాల ప్రవీణ్, తిరుపతి, పెద్ద బోడ మల్లయ్య, గంగాధర్, రంజిత్, రాజేష్, సిద్ధు, నిఖిల్, నితిష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విద్యుత్ దండగన్న కాంగ్రెస్ ను భూస్థాపితం చేద్దాం

**- ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి**

ఓదెల, ప్రభాత వార్త:



రైతులకు విద్యుత్ దండగన్న కాంగ్రెస్ ను భూస్థాపితం చేద్ధామని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓదెల మండలంలోని గుంపుల రైతు వేదికలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న - మేలుకో సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు మూడు పంటలు పండించే విధంగా ప్రాజెక్టుల రూపకల్పన చేసి నిరంతరం నీరుతో పాటు 24 గంటలు విద్యుత్ ను అందించాలనే సంకల్పంతో సిఎం కృషి చేస్తుంటే అధికారంలోకి రాకముందే రైతన్నలపై ఉన్న కపట ప్రేమను కాంగ్రెస్ పార్టీ నాయకులు బయటపెట్టారని అన్నారు. రైతులకు మూడు గంటలు విద్యుత్ ఇస్తే సరిపోతుందని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. రైతన్నలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అధినేత రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయటపడిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కష్టాలకు శాశ్వత చరమ గీతం పాడాలని సిఎం కలలు కన్నారని, నీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో విప్లత్మకమైన పథకాలను తీసుకువచ్చారని తెలిపారు. 4.50 లక్షల కోట్లను ఖర్చు చేసి సరికొత్త రికార్డులను సృష్టించారని తెలిపారు. 3 పంటలు పండించాలనే సంకల్పంతో కేసీఆర్ ఉన్నడని గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అర్ధరాత్రి, అపరాత్రి రైతులు పొలాల వద్దకు వెళ్ళి అనేక సందర్భాలలో ప్రాణాలు కోల్పోయారని తిరిగి అనేక సందర్భాల్లో ప్రాణాలు కోల్పయారని తిరిగి అదే పునరావృతం చేసే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. రైతన్నలను రాజును చేసి వారి ముఖంలో ఆనందాన్ని చూడడమే సిఎం సంకల్పమన్నారు. రైతులు పండించిన ధాన్యాలు కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నారని గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు యూరియా, ఫెస్టిసైడ్స్ సీడ్స్ లభించేవి కాదని హరిగోసలు పడి పంటలు పండించే వారన్నారు. అలాంటి కాంగ్రెస్ ను నమ్మి రైతులు, ప్రజలు తిరిగి పాత రోజులు రాకుండా చూడాలని, బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు మెరుగైనా సౌకర్యాలను అందిస్తూ నిత్యం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేసే విధంగా సిఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఇలంటి సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న తర్వాత ఒక తెలంగాణ రాష్ట్రానికే దక్కిందని దీన్ని ప్రజలు మరువవద్దని వారన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, రైతు సమిటి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్, మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రాజిరెడ్డి, మాజీ ఎంపిపి రమాదేవి శ్రీనివాస్, కన్వీనర్ లు రాజు, జలపతి, యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్, అనుబంధ సంఘాల అధ్యక్షుడు గుండేటి మధు, సర్పంచులు తిప్పారపు చిరంజీవి, ఎల్లస్వామి, అంబాల సంధ్య శ్రీనివాస్, కొమురయ్య, ఉప సర్పంచ్ గట్టు మహేష్, మాజీ సర్పంచులు ఉప్పుల సంపత్, కందాల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు మడ్డి శ్రీనివాస్, ఉప్పుల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, రైతు సమితి కో ఆర్డినేటర్లు శ్రీనివాస్, పూర్ణచందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు బొమ్మక నరేష్, రాజుల కిషన్, కాంతాల సదారెడ్డి, చందర్ రావు, మద్దూరి కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి, రైతులు, గ్రామస్థులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**ఆర్డీఓ సోమ రాజేశ్వర్**

కోరుట్ల, ప్రభాతవార్త



వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేవని, వారి విస్మరించేవారు శిక్షార్హులేనని కోరుట్ల ఆర్డీఓ సోమ రాజేశ్వర్ అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్స్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీఓను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రత్యేక టోల్ఫ్రీ నెంబర్ 14567 ఉందని, వారిని నిరాదరిస్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాలు చేయవచ్చున్నారు. వేధింపులకు గురి చేసిన వారిని వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007ప్రకారం 3నెలల వరకు జైలు శిక్షణ విధించే వీలుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్కుమార్, కోరుట్ల, మెట్పల్లిల డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, పబ్బా శివానందం, విస్వనాథం, హన్మంత్, విజయ్, యాకూబ్, ప్రకాష్రావు, రాజ్మోహన్, లక్ష్మీనారాయణ, సైపొద్దీన్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ వార్డులో హరితహారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని 4వ వార్డులో చెట్లు నాటే కార్యక్రమంలో ఏఐఎం ఐఎం అధ వ్యక్షుడు, 4వ వార్డు కౌన్సిలర్ ఎండి.సాబీర్అలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ 110 మొక్కలలో వేప, టేకు, గంధం వంటి మొక్కలు నాటి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి చెట్లు ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ రేష్మపర్వీన్రఫీ, రహేమాన్, రహీం, జువేద్, జాకీర్, ఆసీఫ్, రహుష్, మొజీన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఆలయానికి ఆర్థికసహాయం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని అంబారిపేట్ కొచ్చ గుట్ట తండాలో నూతనంగా నిర్మించిన సేవాలాల్ దేవాయలంలో విగ్రహ ప్రతిష్టాపక కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రైతు సంఘం అధ్యక్షుడు గడ్డం భూమారెడ్డి, కుమారుడు గడ్డం దివాకర్రెడ్డి నూతనంగా నిర్మించిన సేవాలాల్ ఆలయానికి రూ. 50వేల ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు దరి ్శంగ్ నరేష్, హరి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి శరణ్య చదువు బాధ్యత నాదే

**- ఎమ్మెల్సీహామీ**

ఎలిగేడు, ప్రభాత వార్త:



పేదరికంతో చదువుకునే స్తోమత లేక చదువు మధ్యలోనే ఆగుతుందని భయంతో ఉన్న ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన కీర్తి శరణ్యపై చదువుల కోసం ఎంత ఖర్చైనా నేనే భరిస్తానని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ తానుపర్తి భాను ప్రసాద్ రావు భరోసా ఇచ్చారు. శనివారం ఏలూరులో విలేకరులతో మాట్లాడుతూ.... కీర్తి శరణ్య చదువు పేదరికంతో ఆగిపోవద్దని ఉద్దేశ్యంతో ఎంబిబిఎస్ పూర్తి అయ్యే వరకు ఖర్చులు ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు భరిస్తానని హామీ ఇవ్వడం పై కీర్తి శరణ్య వారి తల్లిదండ్రులు లక్ష్మణ్ రాజేశ్వర్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి తాను పార్టీ స్రవంతి మోహన్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండల రేణుక రాజ నర్సయ్య, సర్పంచ్ సింధుజ, నారాయణ పల్లి సర్పంచ్ కొండల్ రెడ్డి, ముప్పిరి తోట సర్పంచ్ ఐలయ్య యాదవ్, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్, దులికట్ట సింగిల్ విండో మాజీ చైర్మన్ కుక్కిరాల మహేశ్వర రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండి. ఖలీల్, తాన్పర్తి సుధాకర్ రావు, కొంపల్లి నారాయణ, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా గోదాదేవి తిరునక్షత్ర ఉత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



గోదాదేవి తిరునక్షత్ర ఉత్సవంలో భాగంగా పట్టణంలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీగోదా అమ్మవారికి నవ కలశస్థాపన, పంచామృత, ఫలరసాభిషేకాలు, సామూహిక కుంకుమార్చన, తిరుప్పావై విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సేవాపతి ప్రవీణ్కుమార్, వేణుగోపాలస్వామి భక్త బృందం వికాస్ తరంగణి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీవేంకటేశ్వరాలయంలో...

అతిపురాతనమైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆయంలో గోదాదేవి తిరునక్షత్ర ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి పంచామృత ఫలరసాల అభిషేకాలు, పుష్పార్చన, కుంకుమార్చన, గాజుల అర్చన జరుగాయి. అనంతరం తిరుపావై సేవాకాలం అమ్మవారి పల్లకి సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ విక్రమ్, అర్చకులు బీర్నంది నరసింహాచారి, శ్రీనివాసచారి, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవిప్రభాకర్, ఆండాళ్ గోష్టి బృందం సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్లో శాంతిని నెలకొలపాలి

కోరుట్ల, ప్రభాతవార్త



మణిపూర్లో మహిళల నగ్న ఊరేగింపు బాధ్యత మోడీ సర్కార్ దుర్మార్గమైన చర్యని, మణిపూర్ రాష్ట్రంలో విధ్వంసఖాండను ఆపి వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించి శాంతిని నెలకొల పాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కాలబ్, సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లేల బాలకృష్ణ అన్నారు. పట్టణంలోని రూబీ ఫంక్షన్హాల్లో రెండవ రోజు సీపీఎం పార్టీ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ జాతుల మధ్య ఘర్షణను నిలువరించడంలో విఫలమైన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మణిపూర్ ముఖ్యమంత్రి బీరన్సింగ్ బాధ్యత నుండి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముకుందర్రెడ్డి, తిరుపతినాయక్, సులోచన, చైదరి, వినోద్, మానేశా రమేష్, పోశయ్య, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినోద్కుమార్ జన్మదిన వేడుకలు

కథలాపూర్, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను మార్క్ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్డే కేక్కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మండలాధ్యక్షుడు గంగాప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నాగేశ్వర్రావు, వైస్ ఎంపీపీ కిరణ్రావు, మార్కెట్కమిటీ వైస్ చైర్మెన్ సోమ దేవేందర్రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రఫీ, ఊట్పల్లి సర్పంచ్ స్వామి, నాయకులు శంకర్, భూమారెడ్డి, లింబాద్రి, అంజయ్య, నరేందర్, స్వామి, వేణు, గంగాధర్, మహేందర్, శేఖర్, శ్రీధర్, రాజు, నర్సయ్య, గంగారెడ్డి, తిరుపతిరెడ్డి, జానీ, రవి, రాజేష్, భూమయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు అడ్లూరి

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ఓరుగంటి అరుణ్ గుండెపోటుతో గురువారం రోజున మరణించగా శనివారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రూ.3 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అరుణ్ కుటుంబానికి అందజేశారు. వారి వెంట గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ హరి, లక్ష్మినారాయణ, నక్క విజయ్, గంగాధర్, రమేష్, దిలీప్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో వినతిపత్రం అందించిన సిపిఎస్ ఉద్యోగులు

**ధర్మపురి,ప్రభాతవార్త :**



ప్రభుత్వ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ స్థానిక సిపిఎస్ ఉద్యోగులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు వినతి పత్రం అందించారు. స్థానిక తహాశీల్దార్, పోలీస్‌స్టేషన్, మండల పరిషత్, మున్సిపల్, వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాలలో ఈనెల 26న నిర్వహించనున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరా వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ నాయకులు కనపర్తి సంతోష్, చల్ల కృష్ణ, బండారి సతీష్, సాందారికారి రాజేష్, శీలం రాజేష్, సుధాకర్, వెంకటరమణ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరుకై మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణలు హైదరాబాద్‌లోఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించిన మంత్రికి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణలు ధన్య వాదాలు తెలిపారు.

## బాలికల గురుకులంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి**

**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి తెలిపారు. కళాశాలలో సిఇసి విభాగంలో ఎస్‌సి (3), ఎస్‌టి (1), బిసి (4), మైనార్టీ (1), ఒసి (1) ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఈనెల 25న ఉదయం 10 గంటల లోపు తమ గురుకుల కళాశాలలో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

## అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**ధర్మపురి,ప్రభాతవార్త :**

ధర్మపురి మున్సిపల్ పరిధిలో చేపట్టిన రోడ్ల వెడల్పు, డ్రైనేజ్ నిర్మాణ పనులు చాలా చోట్ల పూర్తి చేయకుండా, అసంపూర్తిగా వదిలిపెట్టడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తొందరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో పలు వీధుల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా డ్రైనేజి నిర్మాణం కోసం తవ్వి అలాగే వదిలేశారని, దాంతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. కూరగాయలు అమ్ముకునే వారికోసం మార్కెట్ సముదాయాన్ని నిర్మించినప్పటికీ దానిని ప్రారంభించడం లేదని, దాంతో కూరగాయల విక్రయదారులు చిరు వ్యాపారులు రోడ్లపైనే విక్రయిస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అసంపూర్తిగా వదిలేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్



చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, సింహరాజ్ ప్రసాద్, మల్లేషం, రఫీయొద్దిన్, సీపతి సత్తన్న, చిలుముల లక్ష్మణ్, అప్పం తిరుపతి, లక్ష్మణ్, శ్రీనివాస్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు త్వరలో పిఆర్సీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో, 2023 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, బోయినపల్లి ఆనందరావులు శనివారం జగిత్యాల అర్బన్ మండలంలోని, జెడ్పిఎచ్ఎస్ ధరూర్ క్యాంపు పాఠశాలలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్న ఐఆర్‌తో కూడిన పిఆర్సీని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఈ నెల చివరి వరకు పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం క్లియర్ చేస్తుందని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో, మొదటి ఉపాధ్యాయ సంక్షేమ సభ్యత్వం, క్రియాశీల సభ్యత్వంను ధరూర్ క్యాంపు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడాల లక్ష్మినారాయణకు పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పూటురి మహేష్, జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు అబ్దుల్ బాసిత్, పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్, పవన్, పిప్పరి శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శనివారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతాంగంలో నెలకొన్న అసంతృప్తిని వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ఉచిత విద్యుత్ కార్యక్రమం ఆనాడు 2004 సంవత్సరంలో ఎన్నికల ప్రణాళికలో పేర్కొని ఉచిత విద్యుత్ సంబంధించి రైతాంగానికి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యుత్ బకాయిలన్నిటిని రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు కూడా రద్దు చేయడం జరిగిందన్నారు. ఆరంభంలో ఏడు గంటలు అని చెప్పి దానిని 9 గంటల విద్యుత్ రెండు విడతులగా రైతుల పంటలకు సరఫరా చేస్తే రైతుకు సరిపడా విద్యుత్ అందిస్తే ఈరోజు విద్యుత్ బిఆర్ఎస్ పార్టీ ప్రారంభించినట్లు ప్రచారం చేసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. ఉచిత విద్యుత్‌ను ఆరంభం చేసింది దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, ఏక మొత్తంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే క్వింటాళుకు రూ.500 బోనస్ వస్తుందని, అలాగే ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. కొడిమ్యాల మండలంలోని సూరంపేట రోడ్డులో ఉన్నటువంటి వాగు బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సూరంపేట చెరువు కట్ట తెగి గ్రామంలో ఉన్న పంట పొలాలు పూర్తిగా దెబ్బతిని నష్టపోయినప్పటికీ ఇప్పటివరకు ఈ ఒక్కరైతుకి కూడా నష్టపరిహారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. బ్రిడ్జిని పూర్తిచేసి రైతులను ఓటు అడగాలని, లేకపోతే ఓటు అడిగే హక్కు కోల్పోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణగౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగురి మహిపాల్‌రెడ్డి, మాజీ కెడిసిసిబి డైరెక్టర్ గుడి మల్లికార్జున్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నాగభూషణ్‌రెడ్డి, మాజీ సర్పంచులు పిడుగు ప్రభాకర్‌రెడ్డి, డబ్బు లక్ష్మారెడ్డి, వడ్లకొండ అను మండ్లు, రాయమల్లు, మాజీ ఎంపిటిసిలు గడ్డం చంద్రమోహన్‌రెడ్డి, మరిపెల్లి శంకర్, నాయకులు రాజేందర్, ప్రసాద్, కిషన్‌రెడ్డి, జితేంధర్‌రెడ్డి, స్వామి, లింగమూర్తి లక్ష్మారెడ్డి, శ్రీను, అంజగౌడ్, సత్తయ్య, నరసయ్య, చిరంజీవి, రవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మించాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్‌కి వినతిపత్రం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సూరంపేట కోనాపూర్ గ్రామాలకు వెళ్లే రహదారి మరమ్మత్తు చేయాలని తెలుగుదేశం పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ జంగం అంజయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శనివారం స్థానిక మండల తహాశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కొడిమ్యాల నుండి సూరంపేట కోనాపూర్ గ్రామాలకు వెళ్లే బ్రిడ్జి మరమ్మత్తులు చేయకపోవడం వల్ల గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నీటి ప్రహారంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని, మండల కేంద్రమైన కొడిమ్యాలలోని విద్యాసంస్థలకు విద్యార్థులు రావాలన్నా ప్రభుత్వ కార్యాలయానికి అవసరాల నిమిత్తం రావాలన్నా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అట్లాగే కొడిమ్యాల నాచుపల్లి రహదారి నిర్మించిన బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు గుర్రం నరసయ్యగౌడ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ సెక్రెటరీ గజ్జల కరుణాచారి, తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం మల్లేషం, మేక రమేష్, ఎల్లేశ్వరి జలేంధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దైవభక్తితో పాటు దేశభక్తి

**జగిత్యాల,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలో నిత్య జనగణమన కార్యక్రమం గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతుంది. మొహర్రం వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో శనివారం ఉదయం పెద్దపులి వేషదారణలో కొందరు భక్తులు టవర్ వద్ద తిరుగుతుండగా జాతీయ గీతం ప్రారంభం అయ్యింది. పులి వేషదారులు సెల్యూట్ చేసి జాతీయ గీతాలాపన చేయడం అందరినీ ఆకట్టుకుంది. ఒక వైపు దైవ భక్తి చాటుతూనే మరో వైపు దేశ భక్తి చాటడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





మెటుపల్లి వార్త

# మెట్‌పల్లికి సబ్‌కలెక్టర్‌ను ప్రభుత్వం వెంటనే నియమించాలి

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి డివిజన్‌కు సబ్ కలెక్టర్‌ను ప్రభుత్వం వెంటనే నియమించాలని కా ంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా డిమాండ్ చేశారు. శనివారం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని ఆయన నివాసంలో ఖుతుబోద్దిన్ పాషా మాట్లాడుతూ మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్‌గా ఉన్నప్పటి నుండి పూర్థి స్థాయిలో సబ్‌కలెక్టర్‌ను నియమం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష ్యం వహిస్తుందని తెలిపారు. ఎన్నో రోజులుగా పూర్తి స్థాయిలోసబ్‌కలెక్టర్ లేకపోవడంతో పాలన పరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎన్నో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండి ప్రజలకు తమకు కావలసని పనులు చేయించుకోలేని పరిస్తితుల్లో ఇబ్బందులు పడుతున్నారాని తెలిపారు. గతంలో ఇంచార్జిగా ఆర్డీఒ ఉన్నప్పటికి ప్రజలకు పూరి ్థస్థాయిలో సేవలు అందలేవని సుమారుగా 3సం.ల నుంచి పట్టించుకునే నాథుడే లేకుండా సబ్‌కలెక్టర్ తయారైందని అక్కడకు వెళ్ళిన ప్రజలకు కనీస సమాధానం చెప్పేందుకు కూడా ఎవరు లేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. ఈ కార్యాలయంలో ఐఎఎస్ స్థాయి అధికారి లేకపోవడంతో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు ఇవ్వడానికి జగిత్యాల జిల్లా కేంద్రం వరకు వెళ్ళాల్సి వస్తుందని ప్రజలు వాపోయారు. దీంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక జనం అవస్థలు పడుతున్నారాన్నారు. చివరకు సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఫిర్యాదులను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,పాలకులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్‌కు పూర్థి స్థాయిలో సబ్‌కలెక్టర్‌ను వెంటనే నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గద్దల భరత్, రాజ్, కోరె రాజ్‌కుమార్, శిలోక్, తేజ, జగదీష్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంభాన్ని ఎమ్మెల్సీ పరామర్శ

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన తూకుంట రామచంద్రం రావు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పట్టబద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంభానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి, గొల్లపెల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నిశాంత్ రెడ్డి, లింగాపూర్, బతికపల్లి గ్రామాల సర్పంచ్‌లు ఈరెల్లి శంకర్, తాటిపర్తి శోభరాణి, మండల బిసీ విభగం అధ్యక్షులు పూసాల తిరుపతి, నాయకులు మద్దెల సుధీర్, దిలీప్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిని జన్మదిన వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలో మండల బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మాజీ విండోచైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, వీణవంక సర్పంచ్ నీల కుమార్, సర్పంచులు బండారి ముత్తయ్య, పోతుల నర్స య్య, పర్లపల్లి రమేష్ తో పాటు మండలంలోని బిఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంట్ భాణి వినిపించి సాధనకు కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ప్రస్తుత ఎంపి సంజయ్ మండలంలో ఏ ఒక్క అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోనందున రాబోయే ఎన్నికల్లో వినోద్ కుమార్ ను ఎంపిగా గెలిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తాండ్ర శంకర్, నేతలు చైతన్య, రెడ్డి రాజుల రవి, క్రాంతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం పథకాలపై ఇంటింటా ప్రచారం

**మల్యాల, ప్రభాత వార్త:**



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్ళ పాలనలో చేపట్టిన వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై శనివారం మల్యాల మండలంలో బిజెపి ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కలపల్లి, మేడంపల్లి, లంబాడిపల్లి గ్రామంలో విశిష్ట వ్యక్తులను కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజలకు చేసిన సేవతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ప్రపంచంలోనే గుర్తింపు పొందిన ఘనత పై ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముదిగంటి రాజిరెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జ్ మౌనిక్, వినోద్, మధు, శివ, తిరుపతి, రాజు, వంశీ, శివ కుమార్, ఓబిసి మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పున్నం సాయి, బూత్ అధ్యక్షులు గంగయ్య, బిజెపి సీనియర్ నాయకులు గుడిపాక రాములు, వెంకట స్వామి పాల్గొన్నారు.

## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కోరుట్ల ఎమ్మెల్యే తన కొడుకును రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం ప్రచారంకు పంపుతున్నాడే తప్ప చెరుకు రైతుల అవస్థలను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సి ంగరావు తెలిపారు. మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మూసివేసి నేటికి ఎనిమిది సంవత్స రాలు అవుతుందని ఇందుకు నిరసనగా చెరుకు రైతులు, ఫ్యాక్టరీ కార్మికుల, ఉద్యోగుల పక్షాన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సి ంగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు మూతపడిన షుగర్ ఫ్యాక్టరీ వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెరిపించాలని డిమాండ్ చేస్తూ ముత్యంపేట గ్రామ సాయిబాబా ఆలయం నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు పెద్ద ఎత్తున శనివారం ఆరవ నిరసన పాదయాత్ర నిర్వహించారు. ఈ మేరకు జువ్వాడి సోదరులు సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించి సిఎం కెసిఆర్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరించే విధంగా చేయాలని పూజ నిర్వహించి పాదయాత్ర చేపట్టారు. షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర నిర్వహించిన పిదప ఫ్యాక్టరీ గేట్ ముందర జువ్వాడి సోదరులు మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటే వ్యవసాయాధారిత పరిశ్రమైన షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయడమా? బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలో రావడం రైతులకు శాపంలా మారిందని నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మరి ముఖ్యంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు దక్కుతుం దన్నారు. గత ఎన్నికల సమయంలో కోరుట్ల ఎమ్మెల్యే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపిస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్నాడే తప్ప ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. కోరుట్ల ఎమ్మెల్యేకు కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ, తనయుడు సంజయ్ పోలిటికల్ ప్రమోషన్ మీద ఉన్న ఆసక్తిలో ఒక్క శాతం కూడా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ మీద లేదని ఈ విషయం ప్రజలకు, రైతులకు అర్థమవుతుందన్నారు. సంజయ్‌కి ప్రజల మీద శ్రద్ధ ఉన్నట్లు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్లాన్ ప్రకారం వార్డులకు పంపే బదులు, జిల్లా చెరుకు రైతులకు సమాచారం ఇచ్చి ఒక వారం లోపల అనగా ఈనెల 30లోపు రైతులతో ముఖాముఖి నిర్వహించి రైతులతో, కార్మికులతో మాట్లాడాలని లేని పక్షంలో రాజకీయ సన్యాసం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇక్కడి నుండి ఎంపిగా ప్రాతినిథ్యం వహించిన కల్వకుంట్ల కవిత కూడా షుగర్ ఫ్యాక్టరీని వంద రోజుల్లో తెరిపిస్తానని మాట ఇచ్చి నెరవేర్చక పోవడంతో ఈ ప్రాంత రైతులు తదుపరి ఎంపి ఎన్నికల్లో కవితకు తగిన బుద్ది చెప్పారానే విషయంను ఎమ్మెల్యే మరువవద్దని రాబోయే ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే కల్వకుంట్లకు చెరుకు రైతులు రాజకీయ సమాధి చేయడం తథ్యమని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి షుగర్ ఫ్యాక్టరీని కొనుగోలు చేసి నడిపిస్తానని కళ్ళబోళ్ళు మాటలు చెప్పి రైతులను మోసం చేసి గెలిచారాని రైతుల నిరసన సెగ భయంతో బాండ్ పేపర్ అర్వింద్ అధనపు భద్రత లేకుండా వీధుల్లో గాని స్వంత పార్లమెంట్ నియోజకవర్గంలోకూడా తిరగని దుస్థితి తెచ్చుకున్నాడాని తెలిపారు. నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగిందని భవిష్యత్‌లో రైతులకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన వెంటనే మూతపడిన షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని తెలిపిన విషయాన్ని , హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంకు వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోపు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని అన్న విషయాలను గుర్తుకు చేశారు. అలాగే వర్షాల కారణంగా నష్టపోయిన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలబడాలని కోరారు. ఈ సందర్భంగా పలు సహాయక కార్యక్రమాల్లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంతకుముందు యూత్ కాంగ్రెస్ శ్రేణులు సిఎం కెసిఆర్, ఎంపి అర్వింద్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతు నాయకులు మామిడి నారయణరెడ్డి, మాజీ జడ్పిటిసి ఎలాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, డా.సాయికుమార్, రాజేశ్వర్‌రెడ్డి, పు ంఢ్ర శ్రీనివాస్‌రెడ్డి, రాజేంధర్‌రెడ్డి, నరేంధర్‌రెడ్డి, నర్స య్య, కొత్తపల్లి రాజరెడ్డి, మల్లాపూర్ ఎంపిటిసి సత్తెమ్మ మల్లయ్య, పెరుమాండ్ల సత్యనారాయణ, అల్లూరి మహేంధర్‌రెడ్డి, గోరుమంతుల ప్రవీణ్, సుంకెట నారాయణరెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లక్ష్మణ్, సురేంధర్‌రెడ్డి, తిరుమల గంగాధర్, ఎంఎ నయిం, నర్స య్య, రంజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష తేదిలను మార్చాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



గ్రూప్ 2 పరీక్ష వాయిదాను కొరుతూ గురుకుల పరీక్షలు జెఎల్ పరీక్షలు ముగిసిన తరువాతే గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించాలని తెలుపుతూ అభ్యర్థులు పట్టణంలోని ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తెలంగాణాలో అత్యంత ఆదరణ పోటీ ఉన్న పరీక్ష గ్రూపు 2 పరీక్ష అని అలాంటి పరీక్షకు ముందు తర్వాత అనేక ఇతర పోటీ పరీక్షలు ఉండడం వలన అభ్యర్థులకు అందోళన కల్గుతుందని తెలిపారు. మూడు ప్రధాన పరీక్షలు అయిన గురుకుల టీచర్ పరీక్షలు, గ్రూప్ 2 పరీక్ష, జెఎల్ పరీక్షల మధ్య కాల వ్యవధి అతి తక్కువగా ఉండడం వలన గురుకుల పరీక్షలు జెఎల్ పరీక్షల నిర్వహన పూర్తి అయితన తర్వాత నిర్వహించాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హండ్ లైబ్రరీ అండ్ స్టడీ హాల్ నిర్వహకులు, పులిమామిడి ప్రవీణ్, రాచమల్ల మహేష్, శంకర్, నరేష్, అనిల్, హరీష్, అభ్యర్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ,పంచాయితీ రాజ్ అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. శనివారం జడ్పి కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన జిల్లా స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ భారీ వర్షాల సందర్భంగా మారుమూల గ్రామలలో ఉన్న గర్భిణీలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తగు వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. నివాస ప్రాంతలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్,ప్రబలకుండా వార్డులలో గ్రామలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సంబందిత అధికారులకు అదేశించారు. ప్రతి శుక్ర మంగళవారం డ్రైడే పాటించాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్ధులకు నాణ్యమైన ఆహారం అందే విధంగా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని అన్నారు. సంక్షేమ హాస్టలలను తనీఖి చేసి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలే వ్యవసాయ అధికారులు రైతులను చైతన్యం చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భిణిలకు సంతులిత పోషక ఆహారం అందించాలని సంక్షేమ అధికారులకు సూచించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యేల అన్ని ప్రభుత్వ శాఖలు ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని అన్నారు.

**- మహిళలకు సఖీ కేంద్రం ద్వారా సేవలను అవగాహన కల్పించాలి**

జిల్లాలో మహిళలపై వేదింపులు,గృహ హింస,వరకట్నం లైగింక దాడులు,పోక్స్, సీనియర్ సిటిజన్ పై వేధింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.బాల్య వివాహలు జరగకుండా గ్రామలలో పట్టణాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మహిళలకు సఖి కేంద్రం ద్వారా అందించే సేవలను ప్రజలకు అవగాహన కల్పిస్తు మహిలలో అత్మ విశ్వసం పెంపోందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధిత మహిళకు సరైన న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని సఖి కేంద్రం నిర్వహకులు సూచించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సిద్దం వేణు, తంగళపెల్లి జడ్పిటిసి మంజుల, కత్తెరపాక ఉమ, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, సిఈవో గౌతం రెడ్డి, విజయ, చాంద్ పాషా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఓలు విధులు సక్రమంగా నిర్వర్తించాలి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

బిఎల్ఓలు విధులు సక్రమంగా నిర్వర్తించినప్పుడే బూత్ లెవల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి వీలుంటుందని ఆర్డీఓ మధుమోహన్ అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గం స్థాయి బూత్ లెవల్ ఆఫీసర్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండల పరిధిలోని 60 మంది బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మధు మోహన్ మాట్లాడుతూ బిఎల్ఓల పాత్ర ఎన్నికల ప్రక్రియ మొత్తానికి బూత్ లెవల్ ఆఫీసర్ మూలాధారమని, బిఎల్ఓలు తమ విధిని పూర్తి స్థాయిలో నిర్వహించినట్లయితే ఎన్నికలు సజావుగా నిర్వహించడాననికి వీలవుతుందని, ప్రస్తుతం రెండవ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభమైందని, ఇందులో భాగంగా అక్టోబర్ 1, 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కుకు అర్హులని, అదేవిధంగా ఓటర్ల జాబితాలో పేరు లేని వారు కూడా ప్రస్తుతం నమోదు చేసుకోవచ్చుని, ఈ విషయాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని బిఎల్ఓలకు సూచించారు. ప్రస్తుతం ఇచ్చే శిక్షణ కార్యక్రమంలో మారినటువంటి నిబంధనల గురించి ఓటర్ల జాబితా సవరణలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తున్నారని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, పూర్తి స్థాయిలో ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని, పూర్తి చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ రాంరెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, శశికాంత్ రెడ్డి, రాజయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

# అనాథ కుటుంబానికి గోవింద రావు ఆర్థిక సహాయం

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన పోలాస లత శ్రీనివాస్ ఇద్దరు అనారోగ్యంతో మృతి చెందగా, వీరికి ఇద్దరు కవల పిల్లలు వివేక్, సిద్ధార్థలు అనాథలుగా మారడంతో అమ్మమ్మ దేవేంద్ర అన్ని తానై పోషించడంతో విషయం తెలుసుకున్న నీటి పారుదల శాఖ విశ్రాంతి ఎస్ఇ గోవింద రావు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 11వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గోవింద రావు కిష్టంపేట గ్రామాన్ని సందర్శించి, అనాథ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంతో గ్రామస్తులు గోవింద రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబిరి కల్పన నరేష్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# లింగంపేటలో పోలీసుల వాహనాల తనిఖీలు

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో శనివారం సాయంత్రం చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాల ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ వాహన దారులు తప్పకుండా వాహనాల ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్‌లైసెన్స్‌లు కలిగి ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని కోరారు. అలాగే వాహనాల నెంబర్‌లు ట్యాంపరింగ్ చేయవద్దని, అలాంటి వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలపై సభ్యుల ఆగ్రహం

**- వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం**

**చందుర్తి, ప్రభాతవార్త.**

ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని సింగల్ విండో చైర్మన్ వచ్చే సమాధానం చెప్పాలని సభ్యులు పట్టుబట్టడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. శనివారం చందుర్తి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, బండపల్లి ఎంపిటిసి గడ్డం రణదీర్ రెడ్డిలు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై ప్యాక్స్ చైర్మన్ వచ్చి నివేదిక అందజేయాలని సభ్యులు పట్టుబట్టారు. రైతుల నుంచి నలబై రెండున్న కిలోలకు తూకం వేసినప్పటికీ రైస్ మిల్లర్లు అదనంగా కోతలు విధించారని, దీంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సభకు సింగల్ విండో చైర్మన్లు గైర్హాజరు కాగా, ఎంపిపి ఫోన్‌లో వారితో మాట్లాడగా, అందుబాటులో లేమని చెప్పడంతో సమావేశాన్ని ఎంపిపి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఐకెపి ఎపిఎం రజిత, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ, ఉప తహాశీల్దార్ లీలారాణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# తాటిపల్లిలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం తాటిపల్లిలో మహిళలకు ఫాతిమా నగర్ ఆడో రేషన్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని శనివారం మల్యాల ఎస్ఐ కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొసైటి ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిక్షణ ద్వారా లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి సర్పంచ్ బింగి జోత్స్న, ఎంపిటిసి అనిత, సిసి రజని, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రూప స్రవంతి, మౌనిక, సొసైటి డైరెక్టర్ సిస్టర్ పీత పాల్గొన్నారు.




# కలెక్టర్ కలిసిన అర్‌డివో

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



సిరిసిల్ల డివిజన్ నూతన ఆర్డివో అనంద్ కుమార్ శనివారం ఆర్‌డివో కార్యాలయంలో భాద్యతలు స్వీకరించారు.బాధ్యతల స్వీకరణ ముందు జిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతిని కలెక్టరేట్‌లో చాంబర్‌లో మర్యాపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాం అందజేశారు. అనంతరం కలెక్టర్ నూతన ఆర్డివోకు శుభాకాంక్షలు తెలిపారు.

# వరద ముంపు ప్రాంతలను సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వరద ముంపు ప్రాంతాను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పరిశీలించారు.గత ఐదు రోజల నుండి కురుస్తున్న భారి వర్షాలకు ముంపు గురి అయిన శాంతినగర్,శ్రీనగర్ కాలనిలను పరిశిలించి,నీటి మళ్ళించే విధంగా కచ్చా కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కొత్త చెరువు మత్తడి నీటిని శ్రీనగర్ కాలిన మీదుగా కచ్చా కాలువ ఏర్పాటు చేసి రిజర్వాయిర్‌లోకి మళ్లించడం జరిగిందన్నారు. ప్రధాన మురికి కాలువలో నీటి ప్రవాహం ఇబ్బంది లేకుండా కాలువలోని షీల్డ్‌ను తోలగించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారలు అందించేలా ప్రజా ప్రతి నిధులు అధికార యంత్రంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి కేటిఆర్ సూచనలు చేస్తు తగిన చర్యలు తీసుకోంటున్నారని తెలిపారు. పాత ఇండ్లు శిథిల వస్తు ఇండ్లులో ఉండకుడదని సూచించారు.ఈ పరిశీలినలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ దిగంబర్, మురళి, డిఈ ప్రసాద్, జిందం చక్రపాణి, ఇరిగేషన్ అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని ఎంపిపికి వినతి పత్రం అందజేత

**చందుర్తి, ప్రభాతవార్త.**



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు శనివారంతో 17వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఎంపిపి బైరగోని లావణ్య రమేష్‌కు విననతి పత్రాన్ని అందజేశారు. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 19వేల రూపాయల వేతనం ఇవ్వాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పది లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, అర్హత కలిగిన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మామిడి నరేష్, కిరణ్ కుమార్, లక్ష్మి నర్సయ్య, గంధం ప్రదీప్, పోతు రాజేశం, పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. వీరికి మండల ప్రజాప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్
- డెంగ్యూ మరణం పట్ల వైద్యాధికారుల విచారణ
- కుటుంబ సభ్యుల వివరాలను ఆరా తీసిన వైద్యాధికారులు



**ముత్తారం, ప్రభాతవార్త:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ సూచించారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కడ రజిత (36) ఇటీవల డెంగ్యూతో మరణించగా, మండల వైద్యాధికారి ఆమె మరణం పట్ల శనివారం విచారణ చేపట్టారు. అనంతరం ఇంటి పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలను వైద్యాధికారులు ఆరా తీశారు. కుటుంబ సభ్యుల్లో ఇంకా ఎవరికైనా జ్వరం గానీ, డెంగ్యూ లక్షణాలు గానీ ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లక్షణాలు లేవని తెలియజేయడంతో, ఇంటి చుట్టూ క్లోరినేషన్ చేయించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి అమరేందర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల అతి త్వరగా వ్యాప్తి చెందుతాయని, దీనికి ప్రధానంగా ఇంటి పరిసరాలే కారణమని, ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. దోమలు, ఈగలు వృద్ధి చెందే కారకాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ అన్ని చర్యలను చేపడుతుందని తెలిపారు. సోమవారం ఖమ్మంపల్లిలోని రజిత ఇంటి పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో ఈ సీజన్‌లో ఇదే మొదటి మరణమని విచారం వ్యక్తం చేశారు. ప్రజలు అధైర్య పడవద్దని, వైద్య శాఖ అన్ని రకాల చర్యలను తీసుకుంటుందని చెప్పారు. ఆయన వెంట బ్రీడింగ్ చెక్కర్ అనిల్, ఎస్ఇఒ నర్సింహా రెడ్డి, ఎంఎల్ఎస్‌పి లావణ్య, ఎఎన్ఎం ఎం.శృతి, ఆశావర్కర్లు ఎ.సరిత, జె.జయ ఉన్నారు.

# బండి సంజయ్‌ని కలిసిన మండల నాయకులు



**మానకొండూర్, ప్రభాతవార్త:** కరీంనగర్ ఎంపీ, మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ను పార్లమెంట్ కార్యాలయంలో శనివారం బీజేపీ మానకొండూర్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానం చేశారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలను బండి సంజయ్ దృష్టికి బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గంగిపల్లి ఎంపీటీసీ రంగు భాస్కరాచారి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, దూలం కిరణ్‌గౌడ్, లక్ష్మాచారి, వంగల ఆంజనేయులు, వుకోయిల రమేష్, ఎదులాపురం అశ్విన్‌తేజ, పూసాల సాయికుమార్, రుద్రోజు గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, కొండ్ర వరప్రసాద్, మడ్డి రాకేష్, కాల్వ సాయి, రేఢిగుంట సాగర్ పాల్గొన్నారు.

# చీర్లవంచలో ఘనంగా మంత్రి కేటీఆర్, వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

- 120 మంది సీనియర్ సిటిజన్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ
- జక్కుల నాగరాజును అభినందించిన నేతలు




**తంగళపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ పుట్టినరోజు వేడుకలతో పాటు మంత్రి కేటీఆర్ ముందస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ట్రస్మా, లైన్స్ క్లబ్ వారు అందించిన 120 జియో స్మార్ట్ ఫోన్లను సీనియర్ సిటిజన్లకు పంపిణీ చేశారు. ఈ మేరకు ట్రస్మా అధ్యక్షులు, లైన్స్ క్లబ్ ఛైర్మన్ యాదగిరి శేఖర్‌రావు, లైన్స్ క్లబ్ గవర్నర్ మధుసూదన్, ఎంపిపి పడగల మానసలు మాట్లాడుతూ మంచి మనసున్న ఇద్దరు నేతల పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అండగా నిలవడం సంతృప్తిగా ఉందన్నారు. సీనియర్ సిటిజన్ సంఘాన్ని ఏర్పాటు చేసి వారికి అండగా నిలుస్తున్న జక్కుల నాగరాజును అభినందించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు అండగా నిలవాలని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను మరిచిపోతున్న ఈ తరం పిల్లలకు, వృద్ధులు తమ అనుభవాలను, కష్టాలను, నడవడికను తెలియజేయాలన్నారు. అనంతరం స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన అతిథులను సర్పంచ్ జక్కుల రవీందర్, జక్కుల నాగరాజులు గజమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, ఉపసర్పంచ్ బ్రహ్మం, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండల్‌రావు, సిరిసిల్ల ట్రస్ట్ మా అధ్యక్షులు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత మండల అధ్యక్షుడు అవధూత మహేందర్, మండల యూత్ నాయకుడు అనిల్‌గౌడ్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ళ స్థలాలు అందించి నీడ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** పేదలకు ఇళ్ళ స్థలాలు అందించి నీడ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా తెలిపారు. మెట్‌పల్లి మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో కొనరావుపేట గ్రామంలోని నిరుపేదలకు ఇళ్ళ స్థలాల పట్టాలను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుతో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 14సం.ల తర్వాత పేదలకు ఇళ్ళ స్థలాల పంటాలను అందించడం జరుగుతుందన్నారు.పలు శాఖల ఆధీనంలోని భూములను గుర్తించి లే అవుట్ చేసి నిరుపేదలను గుర్తించి పట్టాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఆయా భూములను అప్పగిస్తారని ఇళ్ళ స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ళను కట్టుకోవాలని తెలిపారు.గృహలక్ష్మి పథకం కింద సుమారు మూడు లక్షల రూపాయల దశల వారీగా అందిస్తారని, మొదట లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని తెలిపారు. పేదవారికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ళ స్థలాల పట్టాలను అందిస్తున్నదని లే అవుట్‌లో కాలనీలకు అభివృద్ధి చేసుకోవాలని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటిముందు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఆర్డీఓ సోమ రాజేశ్వర్, ఎంపిఓ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం చెపట్టాలని రాస్తారోకో



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామం నుండి గంటలపల్లి వరకు వెళ్లే రోడ్డు ప్రజలకు అసౌకర్యంగా ఉండి నడవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని వెంటనే రోడ్డు నిర్మాణం చెపట్టాలని డిమాండ్ చేస్తూ చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం గంటలపల్లి ప్రజలతో కలిసి ఆర్నకొండలో రాష్ట్ర రహదారిపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాటాలడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి స్వపరిపాలనలో దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ కనీసం గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇక్కడి ప్రజలు దశాబ్ద కాలంగా ఎన్నోసార్లు పాలకులకు వారి బాధలను మొరపెట్టుకున్నప్పటికీ కనీసం పట్టించుకున్నపాపన పోలేదని అన్నారు. రాష్ట్రం బంగారు తెలంగాణ అయిందని గొప్పలు చెప్పుకుంటున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యేకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే పనులు చేపట్టాలని లేకుంటే ఇక్కడి ప్రజలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన స్థానిక ప్రజలను వెంటపెట్టుకుని అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించగా వారు వెంటనే తాత్కలిక మరమ్మత్తులు చెపడుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ ఛైర్మెన్ పురం రాజేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లాల ఆదిరెడ్డి, నాయకులు నిజానపురం చందు, కట్టెకోల శ్రీనివాస్, మొగిలి రమేష్, సంతోష్ రెడ్డి, రాజశేఖర్, ఈర్ల స్వామి, తిరుపతిరెడ్డి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన యువత ఓటు నమోదు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా సిద్ధం చేయడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేస్తున్నామని, 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరి పేరు ఓటరుగా నమోదు చేయడం, మార్పులు, చేర్పులు, దివ్యాంగులకు ఓటు హక్కు కల్పించడం కోసం జాబితాలో నమోదు చేయడంలో పాటూ ప్లాగ్ చేయడం జరుగుతుందన్నారు. కొత్తగా ఆప్ ద్వారా ఓటరుగా నమోదు చేయడం జరుగుతున్నదని, మరణించిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడం, బూత్ స్థాయి అధికారులకు యాప్‌పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్‌ఓటింగ్ యంత్రాలపై ప్రజలకు, గ్రామీణ ప్రాంతాల వారికి అవగాహన, అపోహల నివృత్తికి ప్రయోగాత్మక ప్రదర్శనలు ప్రత్యేక వాహనాలు కల్పిస్తామన్నారు. జిల్లాలోని నియోజకవర్గాల్లో కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్డీఓ కార్యాలయాల్లో జగిత్యాల ఐడిఓసి, ధర్మపురి ఏఆఆర్‌ఓ కార్యాలయాల్లో ప్రదర్శన కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. స్వీప్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆర్డీఓ ఎస్.రాజేశ్వర్, తహశీల్దార్ రాజేష్, రెవెన్యూ సిబ్బంది, బూత్‌స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# డిఎల్‌పిఓ విచారణ

**శంకరపట్నం, ప్రభాత వార్త:** శంకరపట్నం మండలం మొలంగూర్‌లో శనివారం హుజురాబాద్ డిఎల్‌పిఓ లత విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ లతా మాట్లాడుతూ.... మొలంగూర్ గ్రామంలోని 1వ వార్డులో 1/72 ఇల్లుకు గ్రామపంచాయతీ కార్యదర్శి యజమాన్య హక్కు ధ్రువీకరణ పత్రం కరీంనగర్ పట్టణంలో నివాసముంటు బెజ్జంకి మండలంలో వెటర్నరీ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న సయ్యద్ ఖలీల్ అహ్మద్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశం మేరకు మొలంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తుల సమక్షంలో క్షేత్రస్థాయి బహిరంగ విచారణ చేసినట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయి విచారణలో వెళ్లడైనా ప్రతి వాంగ్మూలాన్ని నివేదికలు తయారు చేసి జిల్లా కలెక్టర్ అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఖాజా బషీరొద్దీన్, ఎంపిటిసి ఎస్‌కె మొయిన్, పంచాయతీ కార్యదర్శి మమత, కారోబార్ దాసరి మొగిలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భరత జాతి హృదయ స్పందన మన జాతీయ పతాకం .. రాజిరెడ్డి

**- భగవతిలో ఘనంగా జాతీయ పతాక ఆమోద దినోత్సవం**



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత దేశ ప్రతి పౌరుడి హృదయ స్పందన రెపరెపలాడే మన జాతీయ పతాకమని లయన్ జిల్లా గవర్నర్ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం లయన్స్ ఇంటర్నేషనల్ వేదికగా భగవతీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆమోద దినోత్సవంలో ముఖ్యఅతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడుతూ.. జాతీయ పతాక రూపశిల్పి మన తెలుగు తేజం పింగళి వెంకయ్య రూపొందించిన భారత జాతీయ పతాకాన్ని 1947 జూలై 22న మన దేశ పార్లమెంట్ ఆమోదించిందని, నాటి నుంచి నేటి వరకు ప్రతి ఏట 22 జూలైన జాతీయ ఆమోద దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా వాడవాడల భక్తితో నిర్వహించుకోవడం, జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించడం, జాతీయ జెండా చేతబూని ర్యాలీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. విశిష్ట అతిథి జిల్లా ఉప గవర్నర్ లయన్ లింగరాజు కోదండరామ్ మాట్లాడుతూ... జాతీయ పతాకం మన ఉనికిని ప్రపంచవ్యాప్తం చేస్తున్నదని, దాని దర్శనంతో దేశభక్తి పొంగి పోర్లుతుందని వివరించారు. లయన్ యాదగిరి శేఖర్‌రావు, శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వై.శేఖర్‌రావు నేటి యువతరం మన జాతి గౌరవం ఇనుమడించేలా ప్రవర్తించాలని భగవతి ఆర్విన్ ట్రీ పాఠశాలల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ నేటి యువతకు జెండా చరిత్రను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కెబినెట్ కార్యదర్శి మంద వెంకట రమణారెడ్డి, కార్యక్రమ చైర్మన్ లయన్ కెప్టెన్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, రీజియన్ చైర్మన్లు లయన్ గట్టు రాజయ్య, లయన్ జి.లక్ష్మయ్య, జోన్ చైర్మన్లు విష్ణువర్ధన్, రావికంటి కృష్ణకిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగవతి స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయంలో ఘనంగా బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని జిల్లా గ్రంధాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్‌లు ముఖ్యఅతిధులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రంధాలయంలో విద్యార్ధులకు నూతన భవన సదుపాయం స్మార్ట్ సిటీలో భాగంగా అందిద్దాం అని ఆలోచన చేసిన గొప్ప వ్యక్తి వినోద్ అన్న అంటూ నినాదాలు చేశారు. తర్వాత గ్రంధాలయంలోని విద్యార్ధులకు గ్రూప్ 2 మెటీరియల్‌ను అందించారు. తర్వాత విద్యార్ధులందరికీ నాన్ వెజ్ భోజనం అన్నదానంను నిర్వహించి వారితోపాటు అతిధిలు అందరూ కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు తోట రాములు, బీఆర్ యూత్ నగర అధ్యక్షులు కులదీప్ వర్మ, పటేల్ శ్రావణ్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, మల్లెంకి శ్రీనివాస్, ఆరే రవి గౌడ్, జక్కుల అఖిల్ గౌడ్, బట్టు వరప్రసాద్, వరుణ్‌రావు, బొంకురి మోహన్, మాడిశెట్టి అజయ్, సాయికృష్ణ యాదవ్, వినోద్, ప్రశాంత్, సతీష్, మధు, మైకేల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను నగ్నంగా ఊరేగించడం అమానుషం

**- నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు**

**- జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నరెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మణిపూర్‌లో మహిళలపై కొనసాగుతున్న అరాచకాలు, దుర్మార్గాలపై, దారుణాలపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వహించడంపై నిరసనగా, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ పట్టణంలోని ఇందిరా చౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కర్ర సత్య ప్రసన్న రెడ్డి మాట్లాడుతూ.. మణిపూర్‌లో నెలరోజుల నుండి మహిళలపై అత్యాచారాలు దారుణాలు జరుగుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వంలో చలనం లేదు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసినా ఇంతవరకు దోషులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే బీజేపీ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎక్కడా మహిళలకు రక్షణ లేదని, మహిళలపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠినమైన శిక్షలు అమలు చేయడం లేదని, వీటన్నింటిని మహిళా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మణిపూర్‌లో మహిళలపై దాడి చేసిన ఘటనలో ఒక దేశ సైనికుని భార్య బాధితురాలు అవడం ఈ దేశానికే అవమానకరం, కోర్టు తీర్పుల పేరుతో జాప్యం చేయకుండా దోషులను ఎక్కడ కనబడితే అక్కడ ఉరిశిక్ష వేయాలని, మరొకసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, దురుద్దేశంతో మహిళలను కన్నెత్తి చూడాలంటేనే భయపడే విధంగా కఠినమైన శిక్షలు అమలు చేయాలని జిల్లా మహిళ కాంగ్రెస్ పక్షం డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లావణ్య, జిల్లా మహిళా కార్యదర్శి కవిత, హుస్నాబాద్ బ్లాక్ అధ్యక్షురాలు భారతమ్మ, కరీంనగర్ బ్లాక్ అధ్యక్షురాలు జక్కు సత్య, చొప్పదండి బ్లాక్ అధ్యక్షురాలు తోట సంధ్య, బండ శంకుతల, కొత్తపల్లి మండల మహిళ అధ్యక్షురాలు సుజాత, తిమ్మపూర్ మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి, మహిళా నాయకురాల్లు లత, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై వరినాట్లు వేసి బీజేపీ నాయకుల నిరసన

**మానకొండూర్, ప్రభాతవార్త :** వేగురుపల్లి-మానకొండూర్ ప్రధాన రహదారి అయిన మండల పరిధిలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలోని రహదారి మరమ్మత్తులకు నోచుకోవడంలేదని, గుంతల రోడ్లపై నిలిచిన నీటిలో శనివారం బీజేపీ నాయకులు వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ మానకొండూర్ నుండి వేగురుపల్లి వెళ్లే రహదారి పూర్తిగా గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బంది పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అన్నారం గ్రామంలో ఏళ్లు గడుస్తున్న నిర్మాణ పనులు పూర్తి చేయడం లేదన్నారు. గుంతల రహదారులపై వాహనదారులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తుల నిర్మాణపనులను వేగవంతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, లక్ష్మణాచారి, మండల ఉపాధ్యాక్షుడు వృషకోయిల రమేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆరెల్లి శ్రీహరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, ప్రధాన కార్యదర్శులు ఎదులాపురం అశ్వన్‌తేజ పూసాల సాయికుమార్, రుద్రోజు గణేష్, తాడూరి కిరణ్‌రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కొండ్ర వరప్రసాద్, మడ్డి రాకేష్, నాయకులు దండు కొమురయ్య, మందాడి జగ్గారెడ్డి, కంతాల రాజిరెడ్డి, నూనే కొండాల్‌రెడ్డి, కాల్వ సాయి, రేణిగుంట సాగర్, సంపత్ పాల్గొన్నారు.






# ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా బోయినపల్లి జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** లోక్ సభ మాజీ సభ్యుడు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలను శనివారం కరీంనగర్ ప్రెస్ భవన్‌లో ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య, రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి లోక్ సభ సభ్యునిగా, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా వినోద్‌కుమార్ చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ సందర్భంగా ఆయా శాఖలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ల కోట పేర్కొనకపోవడంతో విషయాన్ని ఓసి జేఏసీ వినోద్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే, ఆయా ఉద్యోగ నియామకాల్లో ఈడబ్ల్యూఎస్ కోటా అమలు కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, చెన్నమనేని పురుషోత్తమరావు, డాక్టర్ శ్రీరాంభట్ల దీపక్‌బాబు, బీరెడ్డి కరుణాకర్‌రెడ్డి, అందెం రమణారెడ్డి, జున్నూతుల రాజిరెడ్డి, కనపర్తి లింగారావు, తాటిపల్లి రాజన్న, గడ్డం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణం ఇలా, విద్యార్ధులు నడిచేది ఎలా ?

**- నిండా నిర్లక్ష్యం, ప్రభుత్వ పాఠశాలపై పట్టింపేది - ఇదే ఆవరణంలో అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉన్నది**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల ఆవరణం అంతా ఇలా బురదతో నిండి ఉంటే విద్యార్థులు నడిచేది ఎలా ? ఇంత నిర్లక్ష్యంగా విద్యార్థుల భవితను పట్టించుకోని అధికారులను, ప్రజాప్రతినిధులను ఎవరు ప్రశ్నించాలి ? ఏమని ప్రశ్నించాలి. మన ఊరు మన బడి పేరుతో వేలాది రూపాయలు వెచ్చించి ఎక్కడ అభివృద్ధి జరుగుతుంది అని ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపే తల్లిదండ్రులు విద్యావ్యవస్థను ప్రశ్నిస్తున్నారు. ఇదంతా ఎక్కడ అనుకుంటున్నారా, చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఇది. ఇక్కడ నిత్యం పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు రోజంతా పాఠశాల ఆవరణంలో ఉన్న బురదను తొక్కి పాఠశాల లోపలికి వెళ్ళాల్సిందే. ఇదే పాఠశాల ఆవరణంలో అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉన్నది, అందులో అయిదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు కూడా ఇదే ఆవరణంలో రోజంతా గడపాలి. ఈ సీజన్‌లోనే పరిశుభ్రత ఇలా ఉంటే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుంది అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

# ఘనంగా వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలను శనివారం మానకొండూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, పిట్టల మధు, శ్యాంసోన్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నల్గొండ తిరుపతిగౌడ్, మురళి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**గంగిపల్లి ఆలయంలో** ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా మండల పరిధిలోని గంగిపల్లి రామాలయం లో మానకొండూర్ సహకార సంఘం ఉపాధ్యక్షుడు పంజాల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో దేవాల యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# మా ఉపాధే.. మాకు ఉరితాళ్లను మిగిల్చింది..

**17వ రోజు పంచాయితీ కార్మికుల గోడు..**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్మికులుగా వివిధ రంగాలలో ఏళ్ల తరబడి సర్వం సాకిరి చేస్తున్న, మా కార్మికులకు ఇంతకాలం మాకు ఉపాధిగా ఉన్న, మా వృత్తి చివరికి, మాకు ఉరితాళ్లను మిగిల్చిందని గ్రామ పంచాయితీ కార్మికులు కమలాపూర్‌లో వాళ్ల గోడును వెల్లబోసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ కార్మికులు గత 17రోజులుగా వారి న్యాయమైన డిమాండ్ల కోసం నిరవదిక రిలే నిరహరదీక్షలు చేస్తున్నారు. అందులో భాగంగానే శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో పంచాయితీ కార్మికులు రిలే నిరహరదీక్షల్లో భాగంగా వారి మెడలకు ఉరితాళ్లను బిగించుకుని ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్మికుల సంఘం నేతలు ఇసంపెల్లి ఐలయ్య, మాట్ల భాస్కర్, అరుణలు మాట్లాడుతూ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలని, పిఆర్సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ పే 19వేల రూపాయలను వేతనంగా చెల్లించాలని జీవో 60 ప్రకారం స్వీపర్లకు 15600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు 19500 చెల్లించాలని వారు డిమాండ్ చేసారు. కార్మికులకు ప్రమాదం సంభావిస్తే వారి కుటుంబానికి 10లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలి. పోస్టు ఆఫీస్ భీమా పథకం కింద చెల్లించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30వేల రూపాయల ఆర్థికంగా సహాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇన్సూరెన్స్ పథకాన్ని 5లక్షలకు పెంచాలని పంచాయితీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్‌లో అతి తక్కువ వర్షపాతం 21.2 మి.మి.నమోదు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం నుండి ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురిసినప్పటికి గత నెల రోజులుగా హుజురాబాద్ ప్రాంతంలో రైతాంగం వర్షాల కోసం ఎదురుచూస్తున్నప్పటికి "అన్ని ఉండి.. అల్లుని నోట్లో శని" ఉన్నట్లుగా హుజురాబాద్ నియోజకవర్గంలో అతి తక్కువ వర్షపాతం నమోదు కావడం పట్ల రైతాంగం నిరుత్సాహంతో ఉన్నారు. ఈ ప్రాంతంలో 21.2మి.మి.ల వర్షపాతం నమోదైనట్లు వాతవారణ శాఖ అధికారులు వెల్లడించారు. జిల్లాలో రామడుగు మండలంలో 226 మి.మి. వర్షాపాతం నమోదు కాగా, జమ్మికుంటలో 21.2 మి.మి., హుజురాబాద్‌లో 32.6మి.మి., వీణవంకలో 32.2మి.మి., ఇల్లందకుంటలో 28.0మి.మి. వర్షపాతం నమోదు కాగా, ఒక్క కమలాపూర్ ప్రాంతంలో మాత్రం 52.6మి.మి. నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఎక్కడ కూడా భారీ వర్షాలు కురిసినట్లు నమోదు కాలేదు. పునాస పంటలైన పత్తి, మక్క, మిర్చి పంటలు మొలకెత్తి ఇప్పుడిప్పుడే మొక్కలు పైకి లేస్తున్నాయి. వ్యవసాయ బావుల వద్ద వరినాట్లు గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాట్లు ఊపందుకున్నాయి. ఎక్కడ కూడా చెరువుల్లోకి, కుంటల్లోకి, కాలువల్లోకి వరదనీరు వచ్చిన దాకాలాలు లేవు. ఎస్సారెస్పీ కెనాల్ నీరు విడుదల చేస్తే కానీ, కెనాల్ దిగువన ఉన్న చెరువులు, కుంటలు నిండే అవకాశం పరిస్థితుల్లో లేదు. మండలాలలోని పెద్ద పెద్ద చెరువుల్లో 50శాతం నీరు ఉన్నప్పటికి ఇంకా వర్షపునీరు వస్తే కానీ, చెరువుల నుండి తూముల్లోకి నీళ్లు వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ కరెంట్ బావుల వద్ద రోహిణి కార్తె తర్వాత పోసిన వరినార్లను రైతులు, ఈ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ముమ్మరంగా నాట్లు కొనసాగి స్తున్నారు. భారీ వర్షాలు పడి చెరువులు, కుంటలు నిండితే కానీ, ఎస్సారెస్పీ కెనాల్ నీరు వస్తేనే ఈ ప్రాంతంలో పూర్తి స్థాయిలో వరినాట్లు కొనసాగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.



# స్పందన ఆనాధ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో గల స్పందన ఆనాధ పిల్లల ఆశ్రమంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో శ్రీరామ వృద్ధాశ్రమంలో మాచనపల్లి మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... రాజకీయ చాణక్యుడు, మంచికి మారుపేరు అయిన బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను ఆనాధ పిల్లలు, వృద్ధుల మధ్య నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం ఆనాధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇల్లందకుంటలోని శ్రీరామ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, దేశిని సదానందం, వేల్పుల శ్రీకాంత్, పర్లపల్లి అశోక్, నాగరాజు, దాచేపల్లి నగేష్, రాచపల్లి ప్రశాంత్, రంజీత్, సముద్రాల సంపత్, గడ్డం సంపత్, సతీష్, ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**-కేసీఆర్ కు వెన్నంటి నడిచిన నాయకుడు బోయినపల్లి వినోద్ కుమార్**

**-మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రథసారథి కేసీఆర్ కు వెన్నంటి నడిచిన ఉద్యమ నాయకుడు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. వినోద్ కుమార్ సిఎం కేసీఆర్ కు నమ్మిన వ్యక్తులలో ప్రియమైన వ్యక్తి అని, తెలంగాణ సాధనలో ముఖ్య భూమిక పోషించిన వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ నాయకుడు సిఎం కేసీఆర్ కు కుడి భుజంలా నిలబడి, న్యాయపరమైన సలహాలు ఇస్తూ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడంలో అత్యంత కృషి చేసి ముందుకు నడిపించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ వార్త

# ఐదు మండలాల పరిధిలో ఘనంగా బోయినపల్లి జన్మదిన వేడుకలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, తెలంగాణ సాధకుడు బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలను శనివారం హుజురాబాద్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మున్సిపల్ చైర్మన్లు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధిక, వైస్ చైర్మన్లు దేశిని స్వప్న, కొలిపాక నిర్మల, ఎంపిపిలు దొడ్డె మమత, ఇరుముల్ల రాణి, ముసిపట్ల రేణుక, సరిగొమ్ముల పావని, తడక రాణి, జెడ్పిటిసిలు శ్రీరాం శ్యాం, లాండిగ కళ్యాణి, బక్కారెడ్డి, సాదవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కనివిని ఎరగని రీతిలో బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి పేదలకు అన్నదానం, ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేసారు. జమ్మికుంట జెడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం ఆధ్వర్యంలో బిజిగిరిషరీఫ్ ఇంకూషావలి దర్గాలో ఇంకూషావలి సమాధికి ఛాదర్‌లు సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధిక, జెడ్పిటిసి శ్రీరాం శ్యాంలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావంలో కెసిఆర్ వెన్నంటి ఉండి, ఆయన వెంట నడిచిన మొదటి వ్యక్తి బోయినపల్లి వినోద్‌కుమార్ అని వారు గుర్తు చేసారు. ఢిల్లీలో వినోద్‌కుమార్ సంవత్సరాల తరబడి మకాం వేసి భారతదేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలు ఏకం చేసి రాష్ట్ర సాధన కోసం 33 రాజకీయ పార్టీల సంతకాలు సేకరించిన వ్యక్తి బోయినపల్లి వినోద్‌కుమార్ అని, జమ్మికుంట ఆర్‌వోబి బ్రిడ్జి, బిజిగిరిషరీఫ్ ఆర్‌వోబి బ్రిడ్జి, ఉప్పల్ ఆర్‌వోబి బ్రిడ్జి మంజూరు చేయించి నిధులు తీసుకువచ్చిన ఘనత వినోద్‌కుమార్‌దేనని ఆయన నిండ నూరేళ్లు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపువాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు టంగుటూరి రాజ్‌కుమార్, దేశిని కోటి, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి మల్లయ్య, బొంగోని వీరన్న, బొద్దుల రవీందర్, లింగారావు, గాజుల భాస్కర్, వద్దూరి విజయ్‌కుమార్, తాళ్లపెల్లి రమేష్, కొలిపాక శ్రీనివాస్, పేరాల సంపత్‌రావు, ప్రవీణ్‌కుమార్, పెర్క చక్రపాణి, శ్రీపతి నరేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వెంకటొరెడ్డితో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి చేయూతనిచ్చిన గండ్రపల్లి సేవా ఫౌండేషన్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వొల్లేటి రుచిత (20) గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గత నాలుగు రోజుల క్రితం మృతి చెందింది. మృతిరాలి తండ్రి గతంలోనే మరణించగా తల్లే అన్ని తానై పోషిస్తుండగా అనారోగ్యం కారణంగా రుచిత మృతి చెందిన విషయం తెలుసుకున్న గండ్రపల్లి గ్రామానికి చెందిన గాదే ప్రభాకర్ పటేల్ పేదరికంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో శనివారం ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సామాజిక కార్యకర్త గండ్రపల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు గాదె ప్రభాకర్ పటేల్ ఆ కుటుంబానికి అండగా నేనుంటానని భరోసా ఇవ్వారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... 20 ఏళ్లకే నూరేళ్ళు నిండిన రుచిత పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ప్రభాకర్ చేసిన పనికి గ్రామస్తులు అతని సేవలను కొనియాడారు.

# దైవ సన్నిధిలో ఇచ్చిన వాగ్ధానాన్ని మరిచిన ఎమ్మెల్యే

**- ముస్లింలకు హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి**
**- ముస్లింలను మభ్య పెట్టేందుకు కొత్త పథకాలు**
**- మైనారిటీ నాయకుల డిమాండ్**



పెద్దపల్లి, ప్రభాతవార్త.

ముస్లింలను ఫకీరులంటూ సంబోధించి అవమానించిన రాష్ట్ర మంత్రి హరీష్ రావు వెంటనే క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, మొహమ్మద్ అస్లటం పర్వేజ్‌లు డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండటంతో బిఆర్ఎస్ నాయకులు ముస్లింను మభ్య పెట్టేందుకు కొత్త పథకాలు తెస్తున్నారని ఆరోపించారు. 12శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి తొమ్మిదేళ్లు గడిచినా ముస్లిం జిర్వేషన్ల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం అంటిముట్టనట్లు వ్యవహరి స్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మైనార్టీలకు కుట్టు మిషన్ల ఆశ చూపి మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణంలో శాదీఖాన, కమ్యూనిటీ హాల్ పనులు నత్త నడకగా సాగుతున్నాయని ఆరోపించారు. శ్మశాన వాటి కోసం రెండెకరాలు భూమి కేటాయిస్తామని మజీదులో హామీ ఇచ్చిన ఎమ్మెల్యే దాసరి కేవలం ఎకరం మాత్రమే కేటాయించారని, దేవ సన్నిధిలో చేసిన వాగ్ధానాన్ని ఎమ్మెల్యే దాసరి విస్మరించారని ఆరోపించారు. పట్టణంలో 6వేల మంది ముస్లిల లోన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే 12లక్షలు మాత్రమే నిధులు మంజూరు చేసి మిగతా ముస్లింల సంక్షేమాన్ని గాలికొదిలేశారని మండిపడ్డారు. పలు కార్యక్రమాల్లో మైనారిటీ నాయకులకు సరైన గుర్తింపు ఇవ్వకుండా వారి రాజకీయ ఎదుగుదలను అణిచివేస్తున్నారని విమర్శించారు. ముస్లిం ప్రజాప్రతినిధులపై చూపుతున్న వివక్షపై నిలదీస్తామని హెచ్చరించారు. ముస్లింలన ఓటు బ్యాంక్ కోసమే తప్పా వారి సంక్షేమం పటల చిన్న చూపు చూస్తుందని ఆరోపించారు. ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ముస్లింలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ముస్లిం పట్ల సవితి ప్రేమ చూపుతున్న బిఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు అబ్దుల్ సర్వర్ ఫాషా, ఎండి.మసూద్, గులాం ఖాజా పాషా, మొహమ్మద్ మెరాజ్, నదీం, అబ్దుల్ హకీం, జీషానుద్దీన్, హుస్సేన్ అలీ తదితరులున్నారు.

# సపోర్ట్ చేస్తేనే దళిత బంధిస్తా అంటూ బెదిరిస్తున్న ఎమ్మెల్యే

**- తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తనకు సపోర్ట్ చేస్తేనే దళిత బంధిస్తా లేకపోతే లేదు అని దళితులను బెదిరిస్తున్నాడని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. శనివారం గోదావరిఖని మేదరబస్తీలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోయినసారి ఎంపిక చేసిన అర్హులు కాని వారు వాళ్లకు దళిత బంధు ఇచ్చారని, అందులో 2, 3లక్షల రూపాయలు లంచాలు తీసుకున్నారని ఆరోపించారు. ఇది ప్రభుత్వం ఇచ్చేదేనని, ఎమ్మెల్యే దళితులకు ఏమి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. మళ్లీ రెండో విడత దళిత బంధుకు ఇంకా రూపమే లేదని, కల్యాణ లక్ష్మి పేరుతో దళితులను ఎమ్మెల్యే అవమాన పరుస్తున్నాడని, ఒక లక్ష రూపాయలు ఇచ్చి కెసిఆర్ మేనమామ అని, నేను చిన్నాన్నని ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నాడని, కల్యాణ లక్ష్మి పేరుతో దళితులను అవమాన పరిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సంక్షేమ పథకాలు ఎవరి సొద్దు కాదని, రాచరిక వ్యవస్థ ఉన్నప్పుడే పేదలకు సంక్షేమ పథకాలు ఉండేవని అన్నారు. సమావేశంలో నాయకులు అల్లప్ప తిరుపతి, భాజా వెంకటేష్, కన్నం భాను చందర్, జి.అఖిల్ వర్మ, చెరుకు పైడి తదితరులున్నారు.

# కాల్పుల సంఘటనను నిరసిస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన

**- మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**
**- ఆందోళనలో పాల్గొన్న ఎంపీ వెంకటేష్ నేత**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బీమ్ ఆర్మీ నేత చంద్రశేఖర్ ఆజాద్‌పై ఇటీవల జరిగిన కాల్పుల సంఘటనను నిరసిస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన జరిగింది. బీమ్ ఆర్మీ, ఆజాద్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బీమ్ ఆర్మీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్ధతుగా నిలిచారు. పెద్దపల్లి ఎంపీ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేతతోపాటు నాయకులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాములు, మన్నె శ్రీనివాస్ రెడ్డిలు ఆందోళనలో పాల్గొని మద్ధతు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వెంకటేష్ నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత పక్షపాతి, దళిత బంధు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు కాల్పులకు గురైన బీమా ఆర్మీ నేత చంద్రశేఖర్ ఆజాద్‌ను బిఆర్ఎస్ పార్టీ తరుపున పరామర్శించి, జంతర్ మంతర్ వద్ద చేస్తున్న ఆందోళనకు మద్ధతు తెలిపేందుకు పాల్గొన్నామని తెలిపారు. దళిత పక్షపాతి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో దళితుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తూ దళిత బంధు వంటి గొప్ప గొప్ప పథకాలు దళితులకు అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతా ఉంటే బిజెపి పాలిత రాష్ట్రాలలో మాత్రం దళితుల హక్కులపై పోరాటం చేసే వారిపైన కాల్పులు జరపడం సిగ్గు చేటని, బిజెపి ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వం అని, బిజెపి పార్టీ దళితుల కోసం చేసిన ఒక్క పథకమైన దేశంలో బిజెపి పాలి రాష్ట్రాల్లో ఉందా అని ప్రశ్నించారు.

# ఆగస్టు 4న కార్మిక గర్జనను జయప్రదం చేయండి

**- ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఆగస్టు 4న కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమతో లాభాలు వస్తున్నాయని, ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు కెసిఆర్‌ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే జీతంతో పది మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారని, తద్వారా సింగరేణిలో లాభాలు వస్తున్నాయని గుర్తు చేశారు. కసిఆర్ 9 సంవత్సరాలు గడుస్తున్న ఏ ఒక్క కాంట్రాక్టు కార్మికుడిని పర్మినెంట్ చేయలేదని, కనీసం కార్మిక చట్టాలను కూడా సింగేరణిలో అమలు పరచకుండా శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. కార్మికుల సమస్యల సాధన కోసం ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ ఆగస్టు 4న కార్మిక గర్జన నిర్వహిస్తుందని, కార్యక్రమానికి కార్మికులు అధిక సంఖ్యలో ఛలో హైదరాబాద్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు గుమ్మడి వెంకన్న, ఆడేపు శంకర్, ఇనుగాల రాజేశ్వర్, గొల్లపల్లి చంద్రయ్య, బి.దేవన్న, మెతుకు వెంకటేశం తదితరులున్నారు.




## నూతన పంప్ సెక్షన్ కమిటీ ఎన్నిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 పంప్ సెక్షన్ నూతన కమిటీని యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి ఎజ్జ రాజయ్య ఆధ్వర్యంలో శనివారం ఎన్ను కున్నారు. ముఖ్య అతిథు లుగా సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, బ్రాంచి కార్యదర్శి రాజరత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 16వ కేంద్ర మహాసభలు గోదావరిఖనిలో ఆగస్టు 25 నుంచి 27 వరకు జరుగుతాయని, దాని కంటే ముందుగా ఆర్జీ 2 బ్రాంచి మహాసభలు ఆగస్టు 16న జరుగుతాయని, ఈ నేపథ్యంలో ఆర్జీ 2 ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్‌లలో నూతన కమిటీలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓసిపి 3 పంప్ సెక్షన్ ఇన్‌ఛార్జిగా నల్ల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్లు, అసిస్టెంట్ ఇన్‌ఛార్జిగా శ్రీధర్ రెడ్డిని నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ అన్న రావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి జిగురు రవీందర్, బ్రాంచి ఆర్గనైజింగ సెక్రటరీ కుంట తిరుపతి, నాయకులు ఆళ్ల రవీందర్, మహేందర్, కె.రవీందర్ తదితరులున్నారు.

## సింగరేణి సూపర్ బజార్‌లో అవకతవకకలపై, సమస్యలపై వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని సింగరేణి సూపర్ బజార్‌లో జరుగుతున్న అవకతవకలపై, సింగరేణి కార్మికులకు ఎదురవుతున్న అసౌకర్యం తదితర విషయాలపై ఆర్జీ 1 ఏరియా సూపర్ బజార్ డివిజనల్ మెనేజర్‌కు హెచ్ఎంఎస అనుబంధ సింగరేణి కోల్‌మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ప్రతీ యేటా వేల కోట్ల రూపాయల టర్నోవర్ చేస్తూ సింగరేణి కార్మికులకు కనీస అవసరాలు అయిన ఉప్పు, పప్పు, చక్కెర విషయంలో కక్కుర్తి పడుతూ కనీస అవసరాలను కూడా తీర్చలేకపోతుందని అన్నారు. కార్మికులకు సబ్సిడీపై ఇస్తున్న గ్యాస్ సిలిండర్ పైన కూడా 5 కిలోమీటర్ల పరిధిలో కార్మికుల వద్ద సర్వీసు ఛార్జి వసూలు చేయకూడదనే నిబంధన ఉన్న దాన్ని తుంగలో తొక్కి ప్రతి కార్మికుని వద్ద 50 నుంచి 70 రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, ఇవ్వకపోతే ఇంటికి వచ్చిన సిలిండర్‌ను వాపసు తీసుకుపోతున్నారని అన్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతిఅందించిన వారిలో ఎం.ఎ.ఖయ్యుం, రాజ లింగయ్య, రాం మోహన్, శ్రీధర్, కొంరయ్య తదితరులున్నారు.

## వర్షాల వల్ల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ సూచించారు. శనివారం డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్‌తో కలిసి ఓసిపి 3 ప్రాజెక్ట్‌ను సందర్శించారు. వ్యూపాయింట్ ద్వారా ఓసిపి 3 పని స్థతాలను పరిశీలించిన అనంతరం గనికి కేటాయించిన లక్ష్యాలు, అందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. వర్షాల వల్ల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడకుండా బొగ్గు ఉత్పత్తి సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వారు అన్నారు. వారి వెంట ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఓసిపి 3 ప్రాజెక్ట్ మెనేజర్ డి.రమేష్, సర్వే అధికారి నర్సింగ రావు, డిజిఎం సివిల్ ధనుంజయం తదితరులున్నారు.

# ఘనంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడి జన్మదిన వేడుకలు

**రామడుగు ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలను శనివారం వెలిచాల గ్రామంలోని ప్రశాంత్ భవన్‌లో మండల బిఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రశాంత్ భవన్‌లోని అనాథ పిల్లల దగ్గర కేక్ కట్ చేసి నిత్యవసర వస్తువులు, పండ్లు, బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ల సరోజన ప్రభాకర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్లు బండపల్లి యాదగిరి, దాసరి రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి మర్కొండ కిష్టారెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యులు వీర్ల సంజీవరావు, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ జూపాక కరుణాకర్, మాజీ మార్కెట్ చైర్మెన్ గంట్లవెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, మార్కెట్ డైరెక్టర్లు శనిగరపు అనిల్‌కుమార్, మీసా లచ్చయ్య, బత్తిని తిరుపతి, ఎంపిటిసి వంచ మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పూదరి వెంకటేష్, నాయకులు కలిగేటి లక్ష్మణ్, నాగుల రాజశేఖర్, సైండ్ల కరుణాకర్, చాడ శేఖర్ రెడ్డి, చంద్రారెడ్డి, ఒంటెల వెంకటరమణారెడ్డి, ఎడవెల్లి మల్లేశం, యూత్ మండల అద్యక్షులు ఆరెపల్లి ప్రశాంత్, లంక మల్లేశం, ఎల్కపల్లి లచ్చయ్య, చంటి శ్రీనివాస్, పెరుమాండ్ల శ్రీనివాస్‌చ ఎల్లమల్లు, నరసింహరాజు, పేగడ శ్రీనివాస్, కొడముంజ లేక రాజు, మీసా వెంకటేష్, పిసరి అనిల్, దైవాల రమణ, జంగిల్ తిరుపతి, గడ్డల రవీందర్, కల్లెపెల్లి అనిల్, సిరిపురం సంజీవ్, రేగురి పోశెట్టి, నిశాంత్, సంజీవ్, శేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఘనంగా పూజలు, అన్నదానం

**చొప్పదండి ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాద్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ జన్మదినం సందర్బంగా చొప్పదండి పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో రిటైర్డు డిప్యూటి కలెక్టర్ బిఆర్ఎస్ నాయకులు బైరం పద్మయ్య ఆద్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా బోయినిపల్లి వినోద్‌కుమార్ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండి మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కాంక్షించారు. ఈ సందర్బంగా ఆయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు అబిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, బిఆర్ఎస్‌మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు గుంట రవి, సర్పంచ్‌లు పెద్ది శంకర్, గుడిపాక సురేష్, ఏలేటి లావణ్య తిరుపతిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, మహేశుని సంధ్య మల్లేశం, నలుమాచు జ్యోతి రామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ గొల్లపల్లి శ్రావణ్‌కుమార్, సీనియర్ నాయకులు సిపెల్లి గంగయ్య, స్వామి, దండె రాజయ్య, దండె లింగన్న, దూస రాము, ఆలయ కమిటి సభ్యులు ఎన్నం మునిందర్, పిట్టల మల్లేశం, గురుస్వాములు కట్ట సత్యానారాయణ, పిట్టల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న డిఎస్పీకి సాయి ఆలయ సత్కారం

**జగిత్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల డిఎస్పీగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన రత్నపురం ప్రకాష్ బదిలీపై కామారెడ్డి వెళుతున్న సందర్భంగా స్థానిక షిరిడి సాయిబాబా ఆలయం పక్షాన డిఎస్పీ ప్రకాష్‌కు ప్రత్యేక పూజలు గావించి వేద పండితులచే స్వామి వారి శేష వస్త్రం,స్వామి ప్రతిమతో ఆశీర్వాదం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నాగుల కిషన్‌గౌడ్, మారం కైలాసం, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, తవుటు రవిచంద్ర, వేణు మాధావచార్య, పంజాల తిరుపతిగౌడ్, పెండం మహేంధర్ పాల్గొన్నారు.

## మల్యాలలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి బర్త్‌డే వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ బర్త్ డే వేడుకలను శనివారం మల్యాల మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద కేక్ ను కత్తిరించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి విమల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ త్రినాథ్, కో ఆప్షన్ సభ్యులు అజర్, సింగిల్ విండో చైర్మన్లు సాగర రావు, రామ్ లింగారెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన చెరుకుపెల్లి రాజేశ్వర్ రెడ్డి అట్లాగే,కొడిమ్యాలకు చెందిన గడ్డం తిరుపతి రెడ్డి తల్లి గడ్డం తులసమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నారాయణగౌడ్, మల్లికార్జున్‌రెడ్డి, ప్రబాకర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రోడ్లపై కేజీ వీల్స్ తో ట్రాక్టర్ నడిపితే చర్యలు

**మల్యాల, ప్రభాత వార్త:**



వ్యవసాయ పనుల నిమిత్తం వినియోగించే కేజీ వీల్ ట్రాక్టర్ లను రోడ్లపై నడిపితే చర్యలు తీసుకుంటామని మల్యాల ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్ రోడ్లపై తిరగడం వల్ల రోడ్లు ధ్వంసం కావడంతో పాటు రవాణాకు ఇబ్బంది కలుగుతుందని, ఎవరైనా రోడ్లపై కేజీ వీల్ ట్రాక్టర్ తో నడిపితే సదరు ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ తో పాటు వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా శనివారం అర్ అండ్ బి ఏఈ జగదీష్ తో పాటు పోలీసులు రాంపూర్, మల్యాల తదితర గ్రామాలలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి మొదటిసారి కేజీబీలు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, ఇకపై కేజీ వీల్ రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

# చొప్పదండి వార్త

## ఘనంగా జన్మదిన వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని 2వ వార్డు పరిదిలో మండల మున్సిపల్ కౌన్సిల్ ఫోరం అద్యక్షులు మాదూరి శ్రీనివాస్ ఆద్వర్యంలో అభివృద్దికి చిరునామా ఆప్యాయతకి మారుపేరు ఉద్యమ విలువలకు విలువ ఇచ్చే అభినవ సిద్దాంతకర్త తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు చిన్నారులతో ఘనంగా కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, పట్టణ విద్యార్థివిభాగం అద్యక్షులు నరేష్ రావణ్, పటటణ ప్రధాన కార్యదర్శి పెద్దెల్లి అనిల్‌కుమార్, మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ జహీరోద్దిన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాండ్ల లక్ష్మణ్, చోటు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ దేవాలయ అభివృద్ధికి విరాళం

**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని దేశరాజుపల్లి గ్రామ పరిధిలోని అనుబంద గ్రామమైన ఆవుదారుపల్లి శ్రీ వీరాంజనేయ దేవాలయ అభివృద్ధికి కరీంనగర్ పట్టణానికి చెందిన చిరంజి పద్మ వెంకట్ ప్రకాష్ శనివారం దేవాలయ కమిటీ చైర్మెన్ అమిరిశెట్టి సుధాకర్‌కు 12116 రూపాయల విరాళాన్ని అందజేశారు. దేవాలయ అభివృద్ధికి విరాళం అందజేసిన దాతకు గ్రామ ప్రజల తరుఫున అమీర్‌శెట్టి సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దొబ్బల మధు, పూదరి సంపత్, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు

**గంగాధర ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు శనివార్ టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గంగాధర మండలం మధురనగర్‌చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణి చేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ తిరుమల్‌రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు నవీన్‌రావు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## దున్నపోతుకు పంచాయతీ కార్మికుల వినతి పత్రం

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం కార్మికులు తమ సమస్యలను పరిష్కారం కోరుతూ దున్నపోతుకి వినతి పత్రం అందజేసి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేశంతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

**రుద్రంగి, ప్రభాతవార్త :**
రుద్రంగి మండల కేంద్రంలోని కొచ్చగుట్ట తండాలో నూతనంగా నిర్మించిన సంత్ సేవాలాల్ ఆలయంలో గిరిజన నాయకులు, తండావాసులు శనివారం శాస్త్రోక్తంగా ధ్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని మామిడి, అరటి ఆకులతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనకు మూడు రోజుల పాటు ప్రత్యేక హోమాలు, అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులతో కలిసి హాజరై స్వామివారిని దర్శించుకొని సేవాలాల్ జగదాంబ కృపతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నామన్నారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ శ్రీబాబ్సింగ్ మహరజ్చే యంత్ర స్థాపన, విగ్రహ స్థాపన, ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం అన్నదానం, నీటి వసతిలాంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు జమీల బేగం, ఎంపీవో సుధాకర్, నాయకులు



గంగం మహేష్, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, బండారి నర్సయ్య, కాదాసు లక్ష్మణ్, గొల్లెం నర్సింగ్, తండా పెద్దలు గుగులోతు హరిసింగ్, రాజేందర్, మోహన్, సంతోష్, నరేష్, రమేష్‌తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## వేములవాడరూరల్ ఎస్ఐగా మారుతి

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ రూరల్ ఎస్ఐగా మారుతిని నియమిస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. సిసిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న మారుతి శనివారం బాధ్యతలు స్వీకరించారు.

## నిర్వాసితులకు పట్టాల పంపిణీ



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో 40 మంది నిర్వాసితులకు ఎమ్మార్వో రాజిరెడ్డి, జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు పట్టాలు అందజేశారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ఈ పట్టాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, బిఆర్ఎస్ నాయకులు బూర బాబు, పర్శరాములు, శ్రీనివాస్, బుచ్చయ్య, జింక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్ శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అన్నారు. వాహనదారులు తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ ట్రాఫిక్ నియమ నిబంధనలకు లోబడి ఉండాలని సూచించారు.

## దొంగ అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు

**వేములవాడ, ప్రభాతవార్త :**



వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న వల్లెపు నవీన్(30) అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ వెంకటేష్ తెలిపారు. సిద్దిపేట జిల్లా తోగుట్ట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన వల్లెపు నవీన్ వరుసగా దొంగతనాలకు పాల్పడుతుండగా వేములవాడ మండలం అగ్రహారం ఆలయం ముందు అతని పట్టుకొని రెండు బైక్‌లు స్వాధీనం చేసుకొని అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వెల్లడించారు.

## ఘనంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



**వేములవాడ, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పట్టణశాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో కోడెమొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ంముందు కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, పొలాస నరేందర్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాస్‌రావు, మారం కుమార్, ఇప్పపూల అజయ్, కొండ కనకయ్య, నీలం శేఖర్, కోఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, బాబున్, రెనోవేషన్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, సంజీవ్, రవిచంద్ర, నాంపెల్లి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పద్మశాలి ఆత్మగౌరవ సభ

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి ఆత్మగౌరవ సభ ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు సుభాష్‌నగర్ పద్మశాలి సంఘం ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షులు అవధూత రజనీకాంత్ తెలిపారు. ఇట్టి సభలో కుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తాటికొండ రాజయ్య, రాపెల్లి శ్రీధర్, తాటికొండ రాజు, భిక్షపతి, లింబాద్రి, గంటాద్రి, పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలి

**రుద్రంగి, ప్రభాతవార్త :**
పచ్చదనం, పరిశుభ్రతలో భాగంగా ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపిపి గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్యలు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారంలో భాగంగా శనివారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల గ్రామంలో మహిళలకు ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్యలు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించి హరితహారంలో భాగస్వాములు కావాలన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా స్వశక్తి మహిళలకు, మహిళ సంఘాల సభ్యులకు, గ్రామ ప్రజలకు పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్, సర్పంచ్ తర్రె ప్రభలత, కోఆప్షన్ సభ్యులు జమీలా బేగం, ఎంపీవో సుధాకర్, ఏపీఎం రాజు, టిఏ ధనుంజయ్, ఐకెపి సిసి వెంకటలక్ష్మి, కార్యదర్శులు రాందాసు, బాబు, నాయకులు గంగం మహేష్, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, బండారి నర్సయ్య, కాదాసు లక్ష్మణ్, గొల్లెం నర్సింగ్, సూర యాదయ్య, వెంకటేశంతో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఘనంగా వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగలపల్లి మండల కేంద్రంలోని లగిశెట్టి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్టులో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండి జగన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బిఆర్ఎస్ నేతలు కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వినోద్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లాకు వినోద్ కుమార్ ఎంపిగా చేసిన సేవలు మరువలేనివన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మానస రాజు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, రామాగౌడ్, నులుగొండ శ్రీనివాస్, ఎగుర్ల కనకరాజు, నేరెళ్ల అనిల్‌గౌడ్, కృష్ణ భగవాన్, హమీద్, ప్రసాద్, అంకారపు మహేందర్, అరవింద్, దుర్గయ్య, రమణ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు పరామర్శ

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



ఇటీవల పొలం వద్ద విద్యుత్ ఘాతంతో తీవ్రంగా గాయపడ్డ పాపయ్యపల్లె గ్రామ సర్పంచ్ రేవతి భర్త నక్క కొమురయ్య యాదవ్‌ను జిలాల యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, మంత్రి కేటిఆర్ పిఏ గణరాజ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మండల సర్పంచుల ఫక్షరం అధ్యక్షుడు వేణుగోపాలరావు, బిఆర్ఎస్ నాయకులు నవీన్‌రావు, అంకారపు రవీందర్, భాస్కర్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా కొమురయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొమురయ్య విద్యుత్ గాయం నుండి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## గుండెపోటుతో నిరుపేద వ్యక్తి మృతి

### - చందాలతో అంత్యక్రియలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎదుల్లా లక్ష్మీనారాయణ అనే నిరుపేద వ్యక్తి గుండెపోటుతో మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే శనివారం వేకువ జామున 2 గంటల సమయంలో ఎదుల్లా లక్ష్మీనారాయణ గుండెపోటుకు గురై మరణించాడు. లక్ష్మీనారాయణది నిరుపేద కుటుంబం. ఉండడానికి కనీసం ఇల్లులేని పరిస్థితి. అతనికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. కూలీ చేసుకుంటూ బ్రతుకు జీవనం సాగిస్తున్న తరుణంలో అకస్మాతు ్గా గుండెపోటుతో నారాయణ మరణించగా మండల ప్రజాప్రతినిధులు, నాయకులు అందించిన ఆర్థికసాయంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్థానికులు నిరుపేద నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వాన్ని ఆదుకోవాలని కోరారు.

# తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం

రామగిరి-(ప్రభాతవార్త)

సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఏ డివిజన్ ల పరిధిలోని సెంటినరీకాలని కమ్యూనిటిహాల్‌లో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు బొద్దు మహేందర్ రావు వర్ధంతి సందర్భంగా బొద్దు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓసిపి1 ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్.రాధాకృష్ణ,టిబిజికెఎస్ యూనియన్ ప్రధానకార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి లు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు.సమాజానికి సేవ చేయాలనే తలంపుతో ముందుకు వచ్చిన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు.రక్తదానంతో పాటు అన్నదానం,అవయవ దానం సైతం గొప్పది అన్నారు.మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించాలన్నారు.పెద్ద సంఖ్యలో రక్తదానం చేయడం వల్ల తలసేమియా వ్యాధిగ్రస్తులను సరైన సమయంలో



ఆదుకున్నవారవుతారన్నారు.రక్తపోటు,మధుమేహం లేని వారి రక్తమే తలసేమియా బాధితులకు అవసరం ఉన్నందున యువతే ముందుకు వచ్చి వీరిని ఆదుకోవలన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించాలి

## -ఆర్జీ3 జిఎం సుధాకర్ రావు

రామగిరి-(ప్రభాతవార్త)

నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి,ఓబి తొలగింపు లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను,చర్యలను చేపట్టాలని ఆర్జీ3 జిఎం ఎన్.సుధాకర్ రావు అన్నారు.శనివారము ఆయన ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని నందు ప్రాజెక్టు అధికారి కె.రాజెందర్ తో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఓసిపి2 ఉపరితల గని విస్తరణ.ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలు,భవిష్యత్తులో గని పురోగతి,వర్షాకాలంలో తీసుకోవల్సిన జాగ్రత్త చర్యలు మొదలగు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు,ఓబి ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని,వర్షాల కారణంగా ఉత్పత్తి,రవాణాలకు అంతరాయం కలగకుండా చూడాలని,వర్షాకాలం వరద నీరు నిల్వకుండా



తగిన జాగ్రత్తలు చేపట్టాలని.భవిష్యత్తులో బొగ్గు అవసరాలను దృష్టిలో పెట్టుకొని అందరు కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా సర్వే అధికారి జైనుల్లా బద్దిన్,ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.నాగరాజు,మేనేజరు కె.వి రామారావు,కె.ఐలయ్య,మహేందర్,కోల శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంభాన్ని ఎమ్మెల్సీ పరామర్శ

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన తూకుంట రామచంద్రం రావు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, జగిత్యాల డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి, గొల్లపెల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నిశాంత్ రెడ్డి, లింగాపూర్, బతికపల్లి గ్రామాల సర్పంచ్‌లు ఈరెల్లి శంకర్, తాటిపర్తి శోభరాణి, మండల బీసీ విభాగం



అధ్యక్షులు పూసాల తిరుపతి, నాయకులు మద్దెల సుధీర్, దిలీప్ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగ కళాకారుల సమస్యలను పరిష్కరించాలని వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణిలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న పర్మినెంట్ ఉద్యోగ కళాకారుల పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్‌కు టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ సమక్షంలో సింగరేణి కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. డబ్ల్యూపిఎస్ అండ్ జిఎం నుంచి కల్చరల్ విభాగాన్ని వేరు చేయాలని, స్పోర్ట్స్ విభాగానికి ఇచ్చినట్లుగానే కల్చరల్ విభాగానికి కూడా వాయిద్య పరికరాలను సమకూర్చాలని, క్లబ్‌సెక్రటరీగా కల్చరల్ విభాగానికి సంబంధించిన కళాకారులను ప్రతీ ఏరియాలో నియమించాలని, ప్రతి ఏరియా కళాకారుల ప్రాక్టీస్ కోసం ప్రత్యేకమై హాల్స్‌ను కేటాయించాలని, ప్రతీ సంవత్సరం అన్ని ఏరియాలలో జరుపబడుతున్న సేఫ్టీ, పర్యావరణ, తెలంగాణ అవతరణ, సింగరేణి అవతరణ మొదలగు అన్ని కార్యక్రమాల నిర్వహణలో కేవలం కల్చరల్ కళ్ళాకారులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి కళాకారులకు గౌరవాన్ని, కార్యక్రమానికి తగినట్లు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతి అందించిన వారిలో వేదిక కళాకారులు కనకం రమణయ్య, ఎస్‌డి.హమీద్, ప్రమోద్, జి.ఆరామారావు, నీలం రవి తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌కు చెందిన పోగుల వీరారెడ్డి, ఎండి.సలాద్దీన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, బిఆర్ఎస్ పార్టీపై విసుగు చెందే కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని ఆయన అన్నారు.

# మంథని వార్త

## జెఎన్‌టియు మంథని ప్రిన్సిపాల్ బదిలి

రామగిరి-(ప్రభాతవార్త)



మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్దన్ ను బదిలీ చేస్తూ యూనివర్సిటి ఉత్తర్వులను జారీచేసింది.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చెరుకు శ్రీదర్‌రెడ్డిని ప్రిన్సిపాల్ గా నియమించిం ది.మెకానికల్ ప్రొఫెసర్ అయిన శ్రీదర్ రెడ్డి కొండగట్టు ఇంజనీరింగ్ కళాశాల నుంచి డిప్యూటేషన్‌గా 14.8.14 న పంపించి వైస్ ప్రిన్సిపాల్ బాధ్యతలు అప్పగించారు.కంప్యూటర్ సైన్స్ సీనియర్ ప్రొఫెసర్ బి.విష్ణువర్దన్ 3.1.17 రోజున కొండగట్టు ఇంజనీరింగ్ కళాశాల నుంచి వైస్ ప్రిన్సిపాల్‌గా మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలకు బదిలీపై వచ్చారు.16.3.22న బి.విష్ణువర్దన్ ను ఇదే కళాశాలలో ప్రిన్సిపాల్‌గా నియమించారు.14 నెలలు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన విష్ణువర్దన్ ను యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు బదిలీ చేయడంతో ఏర్పడిన ఖాళీలో వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీదర్‌రెడ్డిని ప్రిన్సిపాల్‌గా నియమిస్తు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన

కమాన్‌పూర్-(ప్రభాతవార్త)



కమాన్‌పూర్ మండలం సిద్దిపల్లెలో కర్రు వెంకటి,శాలపల్లెకు చెందిన బిల్ల భూమయ్య లు ఇటీవలె మరణించగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు.ఈ సందర్భంగా వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు.అదేవిధంగా శాలపల్లెకు చెందిన చిప్ప రాజేశం కు కాలు ప్యాక్చర్ కాగా వారిని పరామర్శించారు.వారివెంట ప్రజాప్రతిని ధులు,నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సంబరంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కమార్ జన్మదిన వేడుకలు..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కమార్ జన్మదిన వేడుకలు మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేష్ ఆధ్వర్యంలో సంబరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కోసీ వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొత్త తిరుపతి రెడ్డి,పారునంది జలపతి,కో ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్,పింగిలి నరేందర్ రెడ్డి,నూనే సురేష్ సంజీవరెడ్డి,వంగల శ్రీనివాస్‌రెడ్డి,బోయిని తిరుపతి,రంజిత్ మహ్మద్ అజారుద్దీన్ రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటలు విద్యుత్ అందించిన పార్టీ బిఆర్ఎస్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో రైతున్నలకు 24 గంటల విద్యుత్తును అందించి మూడు పంటలు పండించాలన్న సంకల్పమే బిఆర్ఎస్ లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలతో నిర్వహించిన రైతన్న-మేలుకో సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు మూడు పంటలు పండించే విధంగా ప్రాజెక్టుల రూపకల్పన చేసి నిరంతరం నీరుతో పాటు 24 గంటలు విద్యుత్ ను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కృషి చేస్తుంటే అధికారంలోకి రాకముందే రైతన్నలపై ఉన్న కపట ప్రేమను కాంగ్రెస్ పార్టీ నాయకులు బయటపెట్టారని అన్నారు. రైతులకు మూడు గంటలు మూడు గంటలు విద్యుత్ ఇస్తే సరిపోతుంది అని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. రైతులను కాల్చుకు తిన్న రాబందులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని కాంగ్రెస్ పాలనలో పవర్ హాలిడేలు క్రాఫ్ట్ హాలిడేలు ఉండేవని దేశానికి అన్నం పెట్టే రైతన్నకు మూడు గంటలు విద్యుత్తు ఇస్తే సరిపోతుంది అనడం వారి జీవితాలతో చెలగాటం ఆడడం కాంగ్రెస్ నైజం అని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికలలో తరిమి కొట్టాలని పేర్కొన్నారు. రైతన్నలపై అనుషిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ అధినేత రేవంత్‌రెడ్డి నిజస్వరూపం బయటపడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు పండించిన పంటలు ఎండి వారి కంట కన్నీరు వచ్చిందని అన్నారు. రైతులు అప్పులు తెచ్చి మిత్తిలు కట్టలేక గుండెఅలు ఆగిపోయామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులు ఎదుర్కొన్న కరెంటు కష్టాలను అంత తొందరగా ఎలా మర్చిపోతామని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కష్టాలకు శాశ్వత చమర గీతం పాడాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కలలు కన్నారని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాగు రంగాన్ని సంక్షోభం నుండి బయట పడేయాలని నీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో విప్లాత్మకమైన పథకాలను తీసుకువచ్చారని తెలిపారు. 4.50 లక్షల కోట్లను ఖర్చు చేసి సరికొత్త రికార్డును సృష్టించారని తెలిపారు. 3 పంటలు పండించాలని తెలంగాణ రాష్ట్రం సంకల్పం చేస్తుంటే మూడు గంటలు కరెంటు చాలు అని కాంగ్రెస్ పేర్కొనడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రైతన్నలను రాజును చేసి వారి ముఖంలో ఆనందాన్ని చూడడమే ముఖ్యమంత్రి సంకల్పమని అందుకే రైతులకు అడుగుమందు నుండి మొదలుకొని వారు పండించిన ధాన్యాన్ని కల్లాల వద్ద కొనుగోలు చేసి వారి ఖాతాల్లోకి డబ్బులు జమచేస్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు యూరియా అడుగుమందు పెటిసైడ్స్ సీడ్స్ లభించేవి కాదని హరి గోసలు పడి పండించిన ధాన్యాన్ని విక్రయించాలన్న నాన్న అవస్థలు పడేవారని విక్రయించిన ధాన్యానికి తిరిగి డబ్బులు పొందేందుకు బ్యాంకుల వద్ద చెప్పులు లైన్‌లో పెట్టి నిలబడ్డ సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రజల వద్దకు తీరొక్క వేషాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మి గోసపడవద్దని పేర్కొన్నారు. 60 సంవత్సరాల కాలంలో చేయనటువంటి అభివృద్ధి కేవలం 9 సంవత్సరాల కాలంలోనే అభివృద్ధిని చేసి చూపించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందిస్తూ నిత్యం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన దాఖలాలు లేవని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని యావత్ భారతదేశం గర్వించదగ్గ స్థాయికి తీసుకువెళ్లిన ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకాన్ని అందించి ప్రజలు ఇబ్బందులు పడద్దని సంకల్పంతో పాలన సాగిస్తున్నారన్నారు. సంక్షేమ



అభివృద్ధి పథకాలలు భారత దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో స్మశాన వాటికలు డంపింగ్ యార్డులు ఏర్పాటతు చేశారని పేర్కొన్నారు. గతంలో గ్రామాలలో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం ప్రతి గ్రామం నుండి మండల హెడ్ కోటర్ వరకు అధునాతన సౌకర్యాలు గల రహదారులు నిర్మాణాలు చేపడుతూ ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలతో పాటు అంగవైకల్యం వృద్ధవ్య వికలాంగ,వితంతు,బోతకాలు,నేతన్న గీతన్న,ఒంటరి మహిళ ఇలా అనేక పెన్షన్లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు.వీటితో పాటు ప్రజలకు అనేక సౌకర్యాలను కల్పించి మెరుగైన ఆసుపత్రుల సౌకర్యాన్ని ఏర్పాటు చేపడుతున్నామని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి ఏ విధంగా ఉండేదో ప్రజలకు తెలుసునని ప్రస్తుతం ఎలాంటి సౌకర్యాలు ఆసుపత్రిలలో లభిస్తున్నాయో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. గర్భిణీ స్త్రీ నుండి మొదలుకొని ప్రసవం అయ్యేంతవరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహిస్త వారికి సాధారణ ప్రసవం నిర్వహించి కేసీఆర్ కిట్లను అందిస్తున్నామని తెలిపారు.రెప్పపాటు కరెంటు పోనీ గ్రామాలను నేడు మనం చూస్తున్నామని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు కరెంటు ఉన్న దాఖలాలు లేవని ప్రస్తుతం ఏ గ్రామంలో కరెంటు కోతలు లేవని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి గ్రామంలో కూడలిలలో నలుగురు ఒక చోట చేరిన సందర్భాలలో విస్తృత ప్రచారాన్ని చేపట్టి తిరిగి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకి మూడోసారి అధికారాన్ని అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేలా పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ప్రజలు ఆశీర్వాదంతో తిరిగి మూడోసారి అధికారం చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య,మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య,పిఎసిఎస్ చైర్మన్‌లు రామచంద్రారెడ్డి,గజవెల్లి పురుషోత్తం,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,మాజీ చైర్మెన్ రామచంద్రారెడ్డి,మండల కో ఆప్షన్ ఇబ్రహీం,కన్వీనర్‌లు నరెడ్ల సదానందం,గొడుగు మల్లేష్,బోయిని సదయ్య,సర్పంచ్‌లు ఆడెపు శ్రీదేవి రాజు,నరేందర్,సంగీత మహేందర్,రజిత తిరుపతి,ఎంపీటీసీలు సువర్ణ చంద్రు,కౌసల్య శంకర్,ఉపసర్పంచ్‌లు సుదాటి కరుణాకర్,వడ్లూరి సాగర్,గ్రామశాఖ అధ్యక్షులు సారంగపాణి,సాగర్ రెడ్డి,బంధారపు మల్లయ్య,రాయమల్లు,రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్‌లు పులి రాంరెడ్డి,కొట్టే సంపత్,అల్లం రాజేందర్,సర్పంచ్‌లు బండ రవీందర్‌రెడ్డి,కొంకటి మల్లారెడ్డి,గోనె శ్యామ్,దేవేందర్‌రావు,నాగార్జున్‌రావు,బిఆర్ఎస్ పజాప్రతినిధులు,నాయకలు,కార్యకర్తలు,రైతన్న తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి వార్త

# ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అవివేకం బిఎస్పి చీఫ్ ఆర్ఎస్పి

ఎలిగేడు,ప్రభాతవార్త :




బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని బహుజన సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఎలిగేడు మండలం గ్రామాల్లో బహుజన రాజ్యాధికార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఓట్ల కోసం బిజెపి పార్టీ ఎంతకైనా దిగజారుతుందనడానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు కూగి మహిళలు నగ్నంగా ఊరేగించిన సంఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల్లో మత దిద్వేషాలు రెచ్చగొట్టి అధికారులకు రావడం బిజెపి నైజమన్నారు. తెలంగాణలో బిజెపి టిఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందంతో రాజకీయాలు చేస్తున్నారని ఈ రెండు పార్టీలు ఒకటేనన్నారు. అధికారంలో వస్తే గిరిజన రిజర్వేషన్లను పెంచుతామన్న కిషన్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో బిజెపి నాయకులు రాజేంద్రసచారి కమిటీ నివేదిక చదవాలని ఇతవు పలికారు. ఎలాంటి కమిటీ నివేదికలు లేకుండానే ఆగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. భారతమాత జై అని ప్రగల్బాల్ పలికే నరేంద్రమోడీ బిజెపి పాలిత రాష్ట్రాల్లో అదివాసులపై దళితులపై జరుగుతున్న అత్యాచారాలు హింసపై ఎందుకు మౌనంగా ఉంటున్నాడో చెప్పాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్సి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య,బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష,జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు,ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్ జోనల్,నియోజకవర్గం అధ్యక్షులు బొంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సతూరి అనిల్,కోశాధికారి ఎండి రియాజ్,మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత,జిల్లా మహిళ్యా కన్వీనర్ పూరెల్ల స్వప్నగౌడ్,జిల్లా ఇంచార్జ్ బాల కళ్యాణ్ పంజా,మొలుమూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# -కేసీఆర్ పెద్దపల్లిలో పోటీచేస్తు బిఎస్పీ చేతిలో ఓటమి తప్పదు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపల్లిలో పూడి చేస్తారనే వార్తలు వస్తున్నాయని పోటీ చేస్తే బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి చేతిలో ఓటమి తప్పదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు.శనివారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. జూనియర్ కళాశాల మంజూరు చేస్తున్నామని పెద్దపల్లి ఎంపిగా పనిచేసిన బాల్క సుమన్ ఎలిగేడులో అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చి ప్రకటించిన ఇంతవరకు జూనియర్ కళాశాల సాకారం కాక విద్యార్థులు చదువులు మధ్యలోనిఒ ఆపేస్తున్నారని గెలిచిన ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని విమర్శించారు. మండలము ఏర్పడి 23 సంవత్సరాలు గడిచిన పోలీస్ స్టేషన్ తెచ్చే దమ్ము లేని నాయకులను వచ్చే ఎన్నికల్లో ఊడగొట్టాలన్నారు. 17 రోఉలుగా తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తున్న వారిని సమస్యలను పరిష్కరించే తీరిక ముఖ్యమంత్రి కేసీఆర్ లేదా అని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ సిబ్బంది మధ్యల చిచ్చుపెట్టి సమ్మెను విచ్చిన్నం చేయడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఎండనక వాననక మురికి కాలువలలో తమ జీవితాలను దారపోస్తున్న కేసీఆర్ ప్రభుత్వం వారిని పట్టించుకోక బడా కాంట్రాక్టర్ల ఇచ్చే మామూళ్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులను కట్టబెడుతుందని విమర్శించారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు మరోసారి బహుజనులు మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వారి మాటలు నమ్మి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు మోసపోవద్దని ఇతవు పలికారు. బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు తమ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శ దాసరి హనుమయ్య,బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష,జిల్లా అధ్యక్షులు గొట్టే



రాజు,ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్ జోనల్,నియోజకవర్గ అధ్యక్షులు బొంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నార్ల గోపాల్‌యాదవ్,ప్రధాన కార్యదర్శి సతూరి అనిల్,కోశాధికారి ఎండి రియాజ్,మహిళ్యా కన్వీనర్ కుమ్మరి సవిత,జిల్లా ఇంచార్జ్ బాల కళ్యాణ్ పంజా,మొలుమూరి చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ఉద్యోగులకు లంచ్ రూంలను సిద్ధం చేయాలి
- సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో క్యాంటీన్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ కార్యాలయాలలో ఫైలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమయ పాలన పాటిస్తూ, కార్యాలయ సమయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విస్తృతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. తనిఖీ సమయంలో కలెక్టర్ ఉద్యోగులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయ గదుల్లోనే టేబుల్‌పైన కాకుండా లంచ్ రూంలో మధ్యాహ్న భోజనం చేసేందుకు వీలుగా మూడు రోజుల్లో పురుషులకు, మహిళలకు వేరు వేరుగా లంచ్ రూంలను సిద్ధ చేయాలని, సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో క్యాంటీన్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవలని, జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ పరిపాలన అధికారిని ఆదేశించారు. అలాగే సమీకృత కలెక్టరేట్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే దిశగాపై అంతస్తు ఓపెన్ కారిడార్ ప్రదేశాలలో కుండీలలో ఆకర్షణీయమైన పూల మొక్కలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన చైల్డ్ కేర్ సెంటర్‌లో సోమవారం నాటికి ఒక అంగన్‌వాడీ టీచర్, ఆయాను ఏర్పాటు చేయాలని, జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన డయాగ్నస్టిక్ హబ్ ద్వారా కలెక్టరేట్‌లోని ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి స్థాయిలో హెల్త్ చెకప్ చేయాలని కలెక్టర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్‌కు సూచించారు. ప్రభుత్వ కార్యాలయంలో ఫైలింగ్ పకడ్బందీగా చేయాలని, ఫైలింగ్‌కు పూర్తి భద్రత ప్రమాణాలు పాటించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన మేర ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. సమీకృత కలెక్టరేట్‌లోపై అంతస్తులో నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులున్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం పెద్దపల్లి డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హస్పటల్ లో చికిత్స పొందుతున్న మహిళ పేషెంట్ యొక్క ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోజువారి నమోదు చేసే రికార్డులను పరిశీలించి రోజువారి జరిగే నేషనల్ ప్రోగ్రాంలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బిపి, షుగర్, టిబి మొదలగు వ్యాధిగ్రస్తుల సంఖ్య వివరాలు తెలుసుకున్నారు. మేల్ ఫ్యామిలీ ప్లానింగ్ కోసం గర్రెపల్లిలో వారం తర్వాత క్యాంపు నిర్వహించబడుతుందని కావున కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునే మగవారిని పంపాలని సూచించారు. అదే విధంగా ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ శాహబజ్ ఖాన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సుధాకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, హస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జులై 24న లాటరీ పద్ధతిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్ల కేటాయింపు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జులై 24న లాటరీ పద్ధతిన బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశాలకు సీట్ల కేటాయింపు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 సంవత్సరాల పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్ కింద పాఠశాలల్లో ఒకటవ తరగతి నాన్ రెసిడెన్షియల్‌లో 70 సీట్లు, 5వ తరగతి రెసిడెన్షియల్‌లో 73 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం, రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులు సీట్ల కేటాయింపు, జులై 24న మధ్యాహ్నం 3గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు జులై 24న మధ్యాహ్నం 3గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే లాటరీ పద్ధతిన సీట్ల కేటాయింపు కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

# గులాబీ గూటికి తోట వేణు..?

- ఎన్నికల వేళ మరికొందరితో సిద్ధమైన వైనం
- అంతర్గతంగా కుదిరిన సమీకరణలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హెచ్ఎంఎస్ జిల్లా కమిటీ అధ్యక్షులు, సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు తోట వేణు రేపో మాపో టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. గోదావరిఖని శివాజీనగర్‌కు చెందిన తోట వేణు సింగరేణి కార్మిక కుటుంబం నుంచి వచ్చిన సింగరేణి సంతతి. తోట వేణు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బిఏఫ్ఎ చదివి ఎంఏఫ్ఎ ఢిల్లీలోని (జెఎన్‌టియు) జవహర్ లాల్ నెహ్రు యూనివర్సిటీలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశాడు. అయితే వేణు చదువుకున్న విద్యార్థి దశలోనే స్టూడెంట్ కాంగ్రెస్‌లో చేరి ఎన్ఎస్‌యుఐలో యూనివర్సిటీ స్థాయిలో పెద్ద పెద్ద నాయకులతో కలిసి విద్యార్థి ఉద్యమాలలో దేశంలోని అత్యున్నతమైన రాహుల్ గాంధీ లాంటి అగ్రశ్రేణి నాయకులతో కలిసి వారి సూచనలు, సలహాలతో పని చేసి అత్యంత అనుభవం సారించారు. ఢిల్లీ విశ్వ విద్యాలయంలో ఉన్నప్పుడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖులు మాత్రమే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఆ పరిచయాలు ఇప్పటికీ కొనసాగుతున్న సందర్భాలు ఉన్నాయి. ఢిల్లీలో చదువు అయిపోయిన ఆయనకు ఢిల్లీ విశ్వ విద్యాలయం సంబంధాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఢిల్లీ విశ్వ విద్యాలయంలో జరిగే విద్యార్థి సంఘాల ఎన్నికల సందర్భంగా తోట వేణుకు ఢిల్లీ నుంచి ఆహ్వానం వస్తుంది. ఆ ఎన్నికల షెడ్యూల్ ఆధారంగా అక్కడికి వెళ్లి అక్కడ ఎన్ఎస్‌యుఐ గెలుపు కోసం అనేక సంవత్సరాలు ఆయన కృషి చేశారు. అంతేగాకుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇప్పటికి ఆయనకు హాస్టల్‌లో ప్రత్యేక గది ఉండటం గమనార్హం. విశ్వ విద్యాలయాలలో మంచి పట్టు ఉన్న తోట వేణు ఎంఎఫ్ఎలో సాధించిన కళ గొప్పది. ఆయన గొప్ప కళాకారుడు. ప్రస్తుతతం కంప్యూటర్ యుగంలో ఆయనది కంప్యూటర్‌లో ఆరి తేరిన చేయి. కంప్యూటర్‌లో కూడా మంచి ప్రావీణ్యం సంపాదించాడు. ప్రతి మాటను వల్ల వేస్తూ ఆకర్షణీయమైన డిజైన్లు వేస్తారు. వీటన్నింటికి తోడు ఆయన డిజిటల్ ఎలక్షన్ చేసి, స్వతంత్రంగా ఎన్నికలకు సంబంధించిన డాటాను సంపాదించాడు. వ్యక్తిగా కంప్యూటర్‌లో అనేక శిక్షణలు పొందిన వేణు రాజకీయ నాయకుడిగా కూడా మంచి నేర్పరి. ఆయన గోదావరిఖని శివాజీనగర్ ఏరియాలో మహిళా రిజర్వేషన్ కారణంగా ఆయన తల్లి తోట అనసూర్యను స్వతంత్ర డివిజన్‌లో ఆమెను కార్పొరేటర్‌గా గెలిపించాడు. గోదావరిఖని పట్టణంలో కూడా ఆయనకు అన్ని వర్గాల ప్రజలు వ్యాపార, వాణిజ్య రంగాలలో ముఖ్యంగా రాజకీయ నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న యువజన నాయకత్వం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆయనను స్వయంగా ఆహ్వానించడం కొన్ని చిన్న చిన్న బలమైన మనస్పర్థాల కారణంగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నారు. ఆయనతోపాటు మరికొందరు నాయకులను, కార్యకర్తలను సమీకరించి, పార్టీలో చేరి గులాబీ కండువా కప్పుకోవడానికి సిద్ధం అవుతున్నారు. అయితే ప్రస్తుత ఎన్నికల సమయంలో కొంత మేరకు ప్రజలను సమీకరించే లక్షణాలు కలిగిన తోట వేణు లాంటి సీనియర్ నాయకులు పార్టీని వీడటం కొంత ఇబ్బందికరమైన పరిస్థితులకు దారి తీయడంతోపాటు కొంత ప్రభావం కూడా ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

### బండి సంజయ్ చేతుల మీదుగా

## చిన్నారికి దేవాన్ష్‌గా నామకరణం

- నర్సంపేట నియోజకవర్గం నుండి కరీంనగర్ వచ్చిన బండి సంజయ్ వీరాభిమాని



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ చేతుల మీదుగా చిన్నారికి దేవాన్ష్ అని నామకరణం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్‌పేట గ్రామానికి చెందిన రాజశేఖర్, స్రవంతి దంపతులు శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్‌ను కలిశారు. తమ బాబుకు నామకరణం చేయాల్సిందిగా కోరారు. ఆ చిన్నారిని ఎత్తుకున్న బండి సంజయ్ దేవాన్ష్ అని నామకరణం చేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ.. తాము బండి సంజయ్ వీరాభిమానులమని, పార్టీ కోసం నిరంతరం పని చేస్తున్నామని అన్నారు. తమ బాబుకు సంజయ్ చేతుల మీదుగా నామకరణం చేయాలని ఎన్నో నెలలుగా ఎదురు చూస్తున్నామని, ఆ అవకాశం ఇప్పుడు రావడంతో మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉందని రాజశేఖర్ సంతోషం వ్యక్తం చేశారు.

## సిరిసిల్ల డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఉదయ్ రెడ్డి



**సిరిసిల్ల బ్యూరో, జూలై 22, ప్రభాతవార్త :** సిరిసిల్ల డిఎస్పీగా ఎన్ ఉదయ్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. శనివారం బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను డిఎస్పీ కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీకి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఎలాంటి సమస్యలున్న నేరుగా తనను కలువవచ్చని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో అందరు సహకరించాలని ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

### కాంట్రాక్టు కార్మికుల

## మెనేజ్‌మెంట్ సిస్టంకు సంబంధించి శిక్షణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కాంట్రాక్టు కార్మికుల మెనేజ్‌మెంట్ సిస్టంకు సంబంధించి శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన ఇన్ మాస్టర్‌లను శాప్‌లో నమోదు, వారి వ్యక్తిగత వివరాలను శాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు, వారి యొక్క ఆరోగ్య వివరాలు, మెడికల్ హిస్టరీ తదితర వివరాలను ఏ విధంగా శాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలో డిజిఎం ఐటి కార్పొరేట్ హరి వంకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ సాంబయ్య, ఏరియా సేఫ్టీ అధికారి బండి సత్యనారాయణ, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, ఐటి మెనేజర్ రాజేష్, సంక్షేమాధికారులు హనుమంత రావు, గణేష్, ఫిరోజ్ ఖాన్, రవీందర్, ఇతర అధికారులున్నారు.

